నేటి దినపత్రిక
# సూర్య
సోమవారం
24 జూన్ 2024
పేజీలు 8
ప్రకాశం
బాపట్ల



ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి

8 లో



## ప్రజలందరూ మెచ్చేలా పాలన

-ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి అనిత
-ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయం వద్ద హోం మంత్రికి ఘన స్వాగతం
-పెద్ద ఎత్తున తరలివచ్చిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు

వివరాలు 3 లో



# అధికారం ఉందని అక్రమాలకు బరితెగింపు

-అధికార అండతో ఆర్టీసి స్థలంపై కన్నేసిన చెవిరెడ్డి
-ఎన్నికలకు కొన్ని రోజుల ముందే సిఎంఆర్ ఇన్‌ఫ్రాకు ఆర్టీసి స్థలం ధారాదత్తం
-ఆర్టీసి అభివృద్ధి, ప్రయాణీకుల యోగక్షేమాలు పట్టించుకోకుండా స్థలం కోసం వైకాపా నాయకుల కుయుక్తులు
-అడ్డుకున్న జనసేన నేతలు
-నిబంధనలకు విరుద్ధంగా బాలినేని అనుచరుల భారీ కట్టడాలు
-రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ కాంప్లెక్స్
-అనుమతులు లేకుండా రూములు ఏర్పాటు
-బ్రేక్ వేసిన మున్సిపల్ అధికారులు

(సూర్యప్రతినిధి, ఒంగోలు)

అధికారం ఉందని వారి ఇష్టమొచ్చినట్లు చేశారు.. ఎన్నికలకు కొన్ని రోజుల ముందే లీజులు మర్పులు చేశారు.. ప్రయాణీకులు నిలిచేందుకు స్థలం లేకపోతే నాటి వైకాపా నాయకులకు అధికారులు దాసోహం అంటు కోట్ల రూపాయల భూములను దారాదత్తం చేశారు. ఇది ఇటీవల ఎన్నికల్లో పోటచేసి ఓడిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అధికార అక్రమాలకు నిదర్శనంకాగా ఒంగోలు పట్టణంలో మరో వైకాపా నాయకుడు బాలినేని శ్రీనివాసులరెడ్డి అనుచరులు అనుమతులు ఒక భవనానికి తీసుకొని తమ ఇష్టారీతిన నిర్మాణం చేయడం వీరి అరాచకానికి దర్శనమిస్తున్నాయి. సదరు ఇద్దరు నేతల వర్గీయులు అధికార ముసుగులో చేసిన కార్యకలాపాలకు సంబంధింత శాఖలు అడ్డుకొని పనులకు బ్రేక్ వేశాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లాకు జిల్లా కేంద్రమైన ఒంగోలు ఆర్టీసిబస్టాండ్ నిత్యం ప్రయాణీకులతో రద్దీగా ఉంటుంది. వచ్చిపోయే ప్రయాణీకు లకు సరైన వసతుల లేక ఇబ్బందలు పడుతుంటారు. కాని ప్రయాణీకులకు సదుపాయలను పక్కన బెట్టి అధికారపార్టీ నాయకులకు ఆస్తులను తాకట్టుపెట్టేందుకు ఆర్టీసి సిద్ధమైంది. ఈ క్రమంలో ఎన్నికలకు కొన్ని రోజుల ముందే తమ ప్లాన్‌ను వైకాపా నాయకులు అమలు చేశారు. ఆర్టీసి బస్టాండ్‌ను అభివృద్ధి చేయాల్సింది పోయి అక్కడఉన్న ఖాళీ స్థలాన్ని 15 సంవత్సరాలకు మిగతా 3లో...

# విద్యుత్ సరఫరా అవసరాలపై ప్రత్యేక దృష్టి

నియోజకవర్గ అభివృద్ధి ఏకైక లక్ష్యం
నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటా
గ్రామాల అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి ప్రణాళికలు
మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడి



అద్దంకి మేజర్‌న్యూస్: విద్యుత్ సరఫరా అవసరాలపై ప్రత్యేక దృష్టి సాధించటం జరుగుతుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. విద్యుత్‌శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన గొట్టిపాటి రవికుమార్‌ను కొరిశపాడు మండల తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో మేదరమెట్లలోని ఎస్.బికన్వెన్షన్ హాల్‌లో అభినందన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై తమ అభిమాననేత మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు బొకేలు, శాలువాలు, పూలదండలతో శుభాకాంక్షలు తెలుపుతూ తమ అభిమానాన్ని చాటారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా మిగతా 3లో...



# పులకించిన భక్తజనం

## భక్తిశ్రద్ధలతో లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం

## స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి స్వామి

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: దక్షిణ సింహాచలంగా పేరుగాంచిన పాత సింగరాయకొండలోని శ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాం గులు, వయోవృద్ధుల సంక్షేమ, సచివాల యాలు, వాలంటీర్లశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి తెలిపారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా లక్ష్మీ



నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఆలయ పాలకమండలి చైర్మన్ మాధవరావు, కార్య నిర్వహణ అధికారి కృష్ణవేణి, పురో హితులు మంత్రికి పూర్ణకుంభంతో మిగతా 3లో...

## అస్వస్థకు గురైన లోకో పైలట్



బాపట్ల మేజర్‌న్యూస్: గానాపూర్ నుండి బెంగళూరు వెళ్తున్న సంఘమిత్ర ఎక్స్ప్రెస్ నందు లోకో పైలట్ గా విధులు నిర్వహిస్తున్న కుమారేసన్ అస్వస్థ కు గురై నీరసించి పడిపోతే సౌటి ఉద్యోగి పై అధికారులకు సమాచారం ఇవ్వగా వారి ఆదేశాల మేరకు బాపట్ల రైల్వే స్టేషన్ ఒకటవ ప్లాట్ ఫారం లో రైల్ ని స్పెషల్ హాల్టింగ్ ఇచ్చి 108 ద్వారా ఏరియా వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. ఎటువంటి ప్రమాదము లేదు త్వరగా కోలుకుంటాడని, బలహీనత వల్ల నిరసించాడని మెరుగైన వైద్యం అందిస్తున్నామని డాక్టర్ తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



చుండూరు,(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: పేద కుటుంబాలు ఆపదలో ఉన్న కాలంలో ఆదుకునే విషయంలో గ్రేస్ ఫౌండేషన్ తామున్నామంటూ ముందుకువచ్చి ఆదుకుంటున్నారు. చుండూరు మండలంలోని వేటపాలెం గ్రామంలో జంపని జార్జ్ అనారోగ్య కారణాలతో మృతి చెందగా విషయం తెలుసుకున్న గ్రేస్ ఫౌండేషన్ అధినేత ఖైతేపల్లి షాలేంరాజు తక్షణ స్పందించి మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని సభ్యులకు సూచించిన మేరకు,గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు,జార్జ్ కుటుంబాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేసి మట్టి ఖర్చుల నిమిత్తం రూ 5 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు గ్రేస్ ఫౌండేషన్ కు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## నష్టపరిహారం అందించాలని హైవే బాధితుల వినతి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మైదుకూరు నుండి సింగరాయకొండ వరకు నిర్మిస్తున్న 167బి జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన పలువురు నిర్మాణాలు రహదారి విస్తరణలో కోల్పోతున్నందున తమకు న్యాయంచేసి ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందించాలని పలువురు బాధితులు కోవిలంపాడు పంచాయతీ సర్పంచ్ షేక్ ఖాదరబీబుజ్జి అధ్వర్యంలో హైవేఅధికారులకు తెలిపారు. కోవిలంపాడు బస్టాండు సెంటరులో ఎన్నో సంవత్సరాలుగా నిర్మాణాలు ఏర్పరచుకొని నివాసముంటున్న పలు కుటుంబాలకు ముందస్తుగా ఎటువంటి సర్వేలేకుండా రెవెన్యూ అధికారులు నష్టపరిహారం అంచనా వేయకుండా రహదారి నిర్మాణదారులు స్థలాలు నిర్మాణాలు ఖాళీచేయండి లేనిపక్షంలో మేము తొలగిస్తామని తెలపడంతో నివాసముంటున్న పలువురు స్థానిక సర్పంచ్ దృష్టికి తీసుకురావడంతో సర్పంచ్ రెవెన్యూ, హైవే అధికారులతో మాట్లాడి రెవెన్యూ రికార్డులు పరిశీలించి సర్వేచేసి మార్కింగ్ ఇవ్వాలని నష్టపోయిన కుటుంబాలకు నష్టపరిహారం వచ్చేలా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా సుమారు 40,50 సంవత్సరాల నుండి నిర్మాణాలు ఏర్పరచుకుని నివాసముంటున్న తమకు ఎటువంటి నష్టపరిహారం ఇవ్వకుండా తొలగిస్తామని హైవేవారు తెలపడంపట్ల ఆవేదన వ్యక్తం చేసి తమకు న్యాయం చేసి నష్టపరిహారం వచ్చేలా చూడాలని హైవేఅధికారులను స్థానికులు కోరారు.

# అమెరికాలో దారుణ ఘటన

## ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ఖండన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గం యాజలి గ్రామ యువకుడు దాసరి గోపికృష్ణ అమెరికాలో దారుణ హత్యకు గురైన సంఘటనపై బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది అత్యంత పాశవిక చర్యగా పేర్కొన్నారు. ఈ దారుణాన్ని తీవ్రంగా ఖండించారు. గోపికృష్ణ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ కొండంత అండగా ఉంటుందని నరేంద్ర వర్మ భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జరిగిన సంఘటనపై తీవ్రస్థాయిలో స్పందించారని నరేంద్ర వర్మ అన్నారు. ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటా మని చంద్రబాబు వెల్లడించారని అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆ కుటుంబానికి అవసరమైన సహకారాన్ని అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నా మని నరేంద్ర వర్మ పేర్కొన్నారు. గోపికృష్ణ భౌతిక కాయాన్ని వీలైనంత తొందరగా స్వస్థలానికి రప్పించే క్రమంలో ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. కర్లపాలెం మండలం యాజలి గ్రామానికి చెందిన దాసరి గోపికృష్ణ బతుకుతెరువు కోసం అమెరికాకు వెళ్ళి అక్కడ అత్యంత దారుణంగా హత్యకు గురికావడం తనను ఎంతగానో కలచి వేసిందని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అన్నారు. ప్రజాతంత్ర వాదులంతా ఇటు వంటి దారుణాలను తీవ్రంగా ఖండించాలని అన్నారు. కుమారుడిని కోల్పోయి తల్లడిల్లుతున్న ఆ కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తన ప్రగాఢ సంతాపం లో పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# యాజలి గ్రామవాసి గోపికృష్ణ హత్య







కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం యాజలి గ్రామానికి చెందిన దాసరి గోపికృష్ణ (32) అమెరికాలో దుండగులు హత్య చేశారు.గ్రామస్తులు, బంధువుల కథనం ప్రకారం యాజలి గ్రామానికి చెందిన దాసరి శ్రీనివాసరావు ,ధనలక్ష్మిల ఒక్కగానొక్క కుమారుడు గోపికృష్ణ బి.టెక్ చదివి హైదరాబాద్ లో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా చేస్తున్నాడు.11 నెలల క్రితం పెళ్లి చేసుకొని సాఫ్ట్వేర్ ఉద్యోగం కోసం అమెరికా వెళ్లాడు. ప్రస్తుతం పార్ట్ టైం జాబ్ గా ఆర్కెన్సాస్లోని ఓ సూపర్ మార్కెట్లో పనిచేస్తున్నాడు. అమెరికా కాలమానం ప్రకారం శుక్రవారం రాత్రి గోపికృష్ణ కౌంటర్ లో ఉండగా ఓ దుండగుడు నేరుగా వచ్చి తుపాకీతో అతడిపై కాల్పులు జరిపారు. తీవ్రగాయలతో గోపికృష్ణ అక్కడికక్కడే కుప్పకూలి పోయాడు. అనంతరం దుండగుడు ఓ వస్తువు తీసుకొని అక్కడి నుంచి పరారయ్యాడు.గోపికృష్ణను వైద్యశాలకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సమాచారం తెలియడం తో గోపికృష్ణ బంధువులు ,కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అయ్యారు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. గోపి స్వగ్రామం యాజలిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బాధిత కుటుంబానికి అండగా తెలుగుదేశం పార్టీ.యాజలి గ్రామానికి చెందిన దాసరి గోపి కృష్ణ మరణ వార్త తెలుసుకొని బాపట్ల ఎం ఎల్ ఏ వేగేసిన నరేంద్ర వర్మ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన బాపట్లలో అందుబాటులో లేకపోవటంతోమాజీ కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ జయ ప్రకాష్ ను పరామర్శకు పంపారు. అన్ని విధాల పార్టీ ఈ కుటుంబానికి అండగా ఉంటుంది అని హామీ ఇచ్చారు.

# వేమూరులో ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



వేమూరు,(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: జన సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో బిజెపి నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన నివాళ్ళు అర్పించారు. అనంతరం బిజెపి సీనియర్ నాయకులు మంద జనార్ధన్ మాట్లాడుతూ స్వతంత్రానంతరం ఏర్పడిన జాతీయ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ కాశ్మీర్ విషయంపై తన మంత్రి పదవిని కూడా వదులుకున్న మహనీయుడన్నారు.ఆయన ఆశయాల కనుగుణంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 370 ఆర్టికల్ ను రద్దు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.భారతదేశ ఔన్నత్యం కోసం డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ త్యాగనిరతిని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు సాంబశివరావు,ఎస్సీ మోర్చా కార్యదర్శి యల్లమాటి దాసు,రాజేష్ తదితరులున్నారు.

# ఇండియా కూటమి నీట్ 2024 కై అర్జీ కొరకు గొర్ల పిలుపు




బాపట్ల, మేజర్‌న్యూస్: నీట్ 2024 పరీక్షలలో జరిగిన అక్రమాలు, చరిత్రలో మొదటిసారిగా 67 మందికి 720/720 అనగ 100% మార్కులు, ఒకే సెంటర్లో ఆరు మందికి 100% మార్కులు, పరీక్ష ప్రారంభించడం ఆలస్యం అనే కారణంతో 1563 మందికి గ్రేస్ మార్కులు మొదలైన అనేక అవకతవకలు జరిగాయి.ప్రభుత్వము గ్రేస్ మార్కులు రద్దు చేసి తిరిగి పరీక్ష ప్రకటించుట, భవిష్యత్తులో నీట్ పరీక్షలు పకడ్బందీగా జరపటానికి కావలసిన సూచనలు చేసేందుకు హైపర్ కమిటీ ఏర్పాటు, సిబిఐ కేసు నమోదు చేసి పరీక్షల్లో జరిగిన అక్రమాల విచారణ ప్రక్రియ ప్రారంభం, నీట్ 2024 సుప్రీంకోర్టులో అనేక కేసులు పెండింగ్ లో ఉన్నాయి ప్రభుత్వము కంటితుడుపు చర్యలు కాకుండా మెరిట్ విద్యార్థుల కు న్యాయం జరిగే ప్రణాళిక అమలు, అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకునే కార్యక్రమం సంబంధించి సోమ వారం నాడు బాపట్ల జిల్లా కలెక్టరేట్ నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ వేదిక లో జిల్లా కలెక్టర్ కు ఇండియా కూటమి రాజకీయ పార్టీల బాపట్ల జిల్లా ప్రతినిధులచే కొన్ని సూచనలతో తయారు చేయబడిన మెమోరాండం ఇవ్వబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమమునకు నీట్ విద్యార్థులు తల్లిదండ్రులు పౌర సమాజం పెద్ద ఎత్తున హాజరు కావలసిందిగా కోరారు గొర్ల శ్రీనివాసరావు సమాజ్ వాది పార్టీ జిల్లా అధ్యక్షుడు బాపట్ల.

## జర్నలిస్ట్ శ్రీనివాసరాకు ఘన సత్కారం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: గత 30 సంవత్సరాలుగా పత్రికా రంగంలో విశిష్ట సేవలందించిన సీనియర్ జర్నలిస్ట్ శిఖాకొల్లి శ్రీనివాసరావును స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆదివారం వాసవి, మహిళా క్లబ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా ప్రతినిధులు వివిఎన్ ప్రసాదరావు, జివిఎల్ ప్రసాదరావు, వాసవి క్లబ్ అధ్యక్షులు వివి శేషారావు, కార్యదర్శి చలువాది రాము, కోశాధికారి పామిడి సుధాకర్, గౌరవాధ్యక్షులు పి.వెంకటేశ్వర్లు, మహిళా క్లబ్ అధ్యక్షులు సిహెచ్ చంద్రావతి, కార్యదర్శి ఎస్.జయశ్రీ, కోశాధికారి జి.శ్రీలక్ష్మి, గౌరవాధ్యక్షులు జి.పద్మజ, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జి.శరత్ బాబు పాల్గొన్నారు.

## ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక బస్టాండ్ సెంటర్లో బిజెపి వ్యవస్థాపక అధ్యక్షులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. బిజెపి వ్యవస్థాపక అధ్యక్షులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం మండల బిజెపి అధ్యక్షులు దుంపా కోటిరెడ్డి ఆధ్వర్యం లో పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పి.మురళి, ఎం.రామారావు, ఎన్.సుబ్బారావు, జి.ఆదినారాయణ, ఎం.వెంకట సుబ్బయ్య, మోహన్‌రావు, టిడిపి నాయకులు వేమా అంకం శెట్టి, ఏ.బిక్షాలు, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని ట్రాన్స్ జెండర్ మృతదేహం



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఏడుగుండ్లపాడు శివారు వెంకటరాజు పాలెం గ్రామ సమీపంలోని రెనాల్ట్ షోరూం వద్ద గుర్తు తెలియని ట్రాన్స్ జెండర్ మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఒంగోలు రూరల్ సీఐ.టి.ఎక్స్ అజయ్ కుమార్ మృతదేహాన్ని పరిశీలించారు. హిజ్రా వయస్సు 35 సంవత్సరాల లోపు ఉంటుందని అన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. సీఐ వెంట ఎస్సై మహేష్, సిబ్బంది ఉన్నారు.

# అధికారం ఉందని అక్రమాలకు బరితెగింపు








**మొదటి పేజీ తరువాయి**

లీజుకు తీసుకొని ఓ స్టార్ హోటల్‌ను నిర్మించేందుకు వైకాపా ఎంపి అభ్యర్థిగా పోటీ చేసిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి వేసిన ఎత్తుగడ బట్టబయలు అయ్యింది. ఒంగోలు ఆర్టీసి బస్టాండ్‌కు చెందిన 1978 స్వేర్‌యాడ్స్ భూమిని చెవిరెడ్డి తన కుమారుడి పేరుతోఉన్న సిఎంఆర్ ఇన్‌ఫ్రా పేరిట ఈ ఏడాది ఫిబ్రవరి 14న తేదిన 15 సంవత్సరాలకు లీజుకు తీసుకున్నారు. అయితే ఆ భూమిని సిఎంఆర్ ఇన్‌ఫ్రా చరిత అనే మరో సంస్థకు సబ్‌లీజుకు ఇవ్వడంతో ఆ సంస్థ వర్గీయులు ఆ ప్రాంతాన్ని శుభ్రం చేసేందుకు ఆదివారం ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న జనసేన జిల్లా అద్యక్షులు రియాజ్ అక్కడకు చేరుకొని ప్రయాణీకులకు వసుతులు లేక ఇబ్బందులు పడుతున్న బస్టాండ్‌కుచెందిన భూమిని ఎలా లీజుకు ఇస్తారని అందులోను సబ్‌లీసు తీసుకున్న వారు పనులు చేయడాన్ని ఆక్షేపిస్తు పనులను అడ్డుకున్నారు. వైకాపాలో ఎన్నికల ముందు వరకు ప్రకాశం, నెల్లూరుజిల్లాలో చక్రం తిప్పిన చెవిరెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఆర్టీసి డిపో అభివృద్ధి, ప్రయాణీకుల యోగక్షేమాలను పట్టించుకోకుండా కుమారుడి పేరిట ఉన్న సంస్థకు లీజుకు తీసుకోవడంపై ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. లీజును రద్దు చేసి ఆర్టీసి స్థలాన్ని ప్రయాణీకుల సౌకర్యార్థం వినియోగించాలని అంటున్నారు. ఇది ఇలా ఉండగా ఒంగోలు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులరెడ్డికి చెందిన ఇద్దరు అనుచరులు పట్టణంలో తమ అధికార అక్రమాలకు దారి తీశారు. ముంగమూరు రోడ్డులోని ఓపిఎస్ వద్ద రెండు భవనాలను నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలను చేపట్టారు. అపార్ట్‌మెంట్ నిర్మాణం కోసం అని అనుమతులు తీసుకొని కమర్షియల్ కోసం ఆ నిర్మాణాన్ని మార్చి నిర్మించి అందులో స్మార్ట్ షాపింగ్‌కాంప్లెక్‌ను ఏర్పాటు చేయాలని చూశారు. దీని ద్వారా రెసిడెన్షియల్‌కు అనుమతులు తీసుకొని కమర్షియల్ కోసం భవనాన్ని నిర్మించి ప్రభుత్వ ఖజానుకు గండికొట్టేందకు సిద్దమైనారు,

అలాగే అరో అనుచరుడు ఇదే ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా అనుమతులు తీసుకున్న నిర్మాణంకు ముందు షాపులు కట్టి నిబంధనలు అతిక్రమించాడని గుర్తించిన మున్సిపల్ అధికారులు ఆనిర్మాణాలను నిలుపుదల చేశారు. వైకాపా అధికారంలో ఉండగా అధికారపార్టీ ముసుగులో ఇద్దరు నాయకుల మద్దతుతో ఒంగోలులో భారీ అక్రమాలకు నాయకులు పల్పడటం బట్టబయలు కావడంతోప్రజలు ఈ వ్యవహారంపై తీవ్రంగా చర్చించుకుంటున్నారు.

# కందుకూరులో త్వరలో ప్రజాదర్బార్ : ఎమ్మెల్యే ఇంటూరి





కందుకూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో, ఆయన మంగళగిరిలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని త్వరలో కందుకూరు నియోజకవర్గంలో కూడా ప్రారంభిస్తామని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రకటించారు. కందుకూరు బ్రాహ్మణ బంధువుల సమాఖ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సౌజన్య దంపతులను ఆదివారం ఘనంగా సత్కరించారు. ముందుగా మేళతాళాలు, వేద మంత్రోచ్ఛారణలతో ఎమ్మెల్యే దంపతులను పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి జనార్ధన స్వామి ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. అక్కడ పూర్ణకుంభ స్వాగతంతో జనార్ధన స్వామి దర్శనం చేయించి, పూజలు నిర్వహించి వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందజేశారు. తరువాత ఆలయం ఎదురుగా ఉన్న కళ్యాణ మండపంలో సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా వారి ద్వారానే తెలుసుకుని, వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించాలన్న ఉద్దేశంతో... మంగళగిరిలో జరుగుతున్న ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని త్వరలో కందుకూరు నియోజకవర్గంలో నిర్వహించబోతున్నట్లు చెప్పారు. కందుకూరు మున్సిపాలిటీకి 15 సంవత్సరాలుగా ఎన్నికలు జరగడంలేదని, దానివలన ప్రజలు ఇబ్బందులు పడుతున్న సంగతి అందరికీ తెలుసన్నారు. పాలకవర్గం ఏర్పాటై, కౌన్సిలర్లు ఉండి ఉంటే తమ సమస్యలను వారికి చెప్పుకునే అవకాశం ప్రజలకు ఉండేదన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ సహకారంతో, అడ్డంకులను తొలగించి, త్వరలో ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేయనున్నట్లు నాగేశ్వరరావు చెప్పారు. మరోవైపు కందుకూరు పట్టణ ప్రజలు ఇన్నాళ్లుగా రకరకాల ప్రచారాలతో ఆందోళనకు గురయ్యేవారని, ఇకపై ఎవరూ భయపడాల్సిన పని లేదన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా కందుకూరులో చిన్న సంఘటన కూడా జరగనిచ్చే ప్రసక్తే లేదని నాగేశ్వరరావు భరోసా ఇచ్చారు. గత ఎన్నికల్లో బ్రాహ్మణ సోదర సోదరీమణులు అందరూ తనకు పూర్తిగా అండగా నిలబడ్డారని, తనకు సహాయ సహకారాలు అందించిన వారందరికీ చేతులెత్తి నమస్కరిస్తున్నారని నాగేశ్వరరావు అన్నారు. బ్రాహ్మణులకు చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే, వెంటనే వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రముఖులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా అవసరాలపై ప్రత్యేక దృష్టి

**మొదటి పేజీ తరువాయి**

భారీ మెజార్టీ అందించిన అద్దంకి నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, నియోజకవర్గ అభివృద్ధి ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుతానని పేర్కొన్నారు. అదేవిధంగా తనకు విద్యుత్ శాఖమంత్రిగా అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేసారు. రాష్ట్రంలో ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు విద్యుత్ సరఫరా అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. విద్యుత్ శాఖ అధికారులు,సిబ్బంది సమన్వయంతో పనిచేసి విద్యుత్‌శాఖకు మెరుగైన ఫలితాలు అందిస్తామని,ముఖ్యంగా నియోజకవర్గంలోని రైతులకు సాగు /ప్రజలకు తాగునీటి కొరకు ఎత్తిపోతల పథకాలు పూర్తి చేయడం,గ్రామాల అభివృద్ధి స్థానిక సమస్యల పరిష్కరించేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్లడం జరుగుతుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.

## పులకించిన భక్తజనం

**మొదటి పేజీ తరువాయి**

స్వాగతం పలికారు. స్వామివారి కల్యాణోత్సవంలో మంత్రి పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ కళ్యాణోత్సవంలో పాల్గొన్నట్లు తెలిపారు. ఎంతో చారిత్రక విశిష్టత కలిగిన ఈ ఆలయాన్ని అన్ని విధా లుగా అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. బ్రహ్మో త్సవాలలో స్వామివారి కల్యాణాన్ని వీక్షించడంలో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ దృష్ట్యా భవిష్యత్తులో ఎల్‌ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. కళ్యాణ వేదికను అభివృద్ధి చేయడంతో పాటు క్యూ లైన్లలో కూడా అవసరమైన మార్పులు చేయాలని అధికారులకు చెప్పామన్నారు. ఈవిషయం లో దాతలు కూడా ముందుకు వచ్చి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. లక్ష్మీ నరసింహస్వామి వారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు వేలాది సంఖ్యలో పాల్గొన్నారు.

**కన్నుల పండుగగా రథోత్సవం...**

పాత సింగరాయకొండ వరాహ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం అనంతరం స్వామివారిని రథంపై గ్రామ వీధులలో ఊరేగింపు నిర్వహించారు. స్వామివారి రథ మహోత్సవాన్ని తిలకించేందుకు చుట్టుపక్క గ్రామాల నుండి వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. రథంపై నరసింహస్వామి దర్శించుకుని స్వామివారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. రథ మహోత్సవ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సింగరాయకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగనాథ్, కొండేపి సర్కిల్ ఇన్స్పెక్టర్ పాండురంగారావు, సింగరాయకొండ ఎస్సై శ్రీరామ్ గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.

## నూకసాన్ని కలిసిన ఎస్‌టియు నేతలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా టీడీపీ అధ్యక్షులు నూకసాని బాలాజీను ఆదివారం స్టేట్ టీచర్స్ (ఎస్‌టియు) యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.టిడిపి కార్యాలయంలో కలిసి వాళ్ళు ఎదుర్కొంటున్న పలు సమస్యలను నూకసాని దృష్టికి తీసుకెళ్లారు. వారి సర్వీస్ రూల్స్‌కు సంబంధించిన విషయాలను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించవలసిందిగా కోరారు. ప్రధానంగా 117జీవో రద్దు చేయాలని, యూనిఫైడ్ సర్వీస్‌రూల్స్ పాటించాలని, ప్లస్ 2 స్కూల్స్‌కి స్టాప్‌ను ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో సన్న బియ్యం సప్లై చేస్తూ మెనూలో మార్పులు తీసుకు రావలసిందిగా విజ్ఞప్తి చేశారు. అనంతనం నూకసానికి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో నేతలు సత్కరించారు.

# ప్రజలందరూ మెచ్చేలా పాలన : హోంమంత్రి అనిత



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రజలందరూ మెచ్చేలా పాలన సాగుతుందని, ప్రజాసంక్షేమం అభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఇస్తామని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఆదివారం రాత్రి ఇసుక దర్శిలోని ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయానికి రాష్ట్ర హోం మంత్రి అనిత వచ్చారు. ఆమెకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఏలూరి అభిమానులు పెద్ద ఎత్తున ఘనస్వాగతం పలికారు. తెలుగు మహిళలు భారీగా హాజరై పూలమాలలు శాలువాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీపై రాష్ట్ర ప్రజలు చూపిన అభిమానం మరువలేనిదని,చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఎన్నికలలో తెలుగుదేశం పార్టీపై నమ్మకంతో ప్రజలు ఆదరించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై నమ్మకంతో రాష్ట్ర ప్రజలు 164 సీట్లతో కూటమిని గెలిపించారని వారి నమ్మకాన్ని నూరు శాతం నిలబెట్టుకుంటామన్నారు. ముఖ్యంగా అమరావతి రాజధాని నిర్మాణం పోలవరం నిర్మాణంపై దృష్టి పెట్టి అతి త్వరలో పూర్తి చేస్తామన్నారు. వైసిపి హయాంలో రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి రోజురోజుకి దిగజారిందని టిడిపి హయాంలో శాంతిభద్రతలను పూర్తిగా పరిరక్షిస్తామన్నారు. ముఖ్యంగా మహిళల రక్షణకు టిడిపి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈపురుపాలెం హత్య కేసులో 24 గంటల్లోనే నిందితులను అరెస్ట్ చేసి చరిత్ర సృష్టించామన్నారు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హ్యాట్రిక్ విజయం సాధించారని బాపట్ల జిల్లా అధ్యక్షులుగా విశేష కృషి చేసి జిల్లాలోని అన్ని స్థానాల్లో టిడిపి ఘన విజయానికి తోడ్పడ్డారని టిడిపి ప్రభుత్వంలో ఎమ్మెల్యే ఏలూరికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఈసందర్భంగా మహిళలతో కొద్దిసేపు మాట్లాడి వారి సమస్యల గురించి అడిగితే తెలుసుకున్నారు. మహిళల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆమె అన్నారు. ఈ సందర్భంగా పలు కేసులను హోం మంత్రి దృష్టికి నేతలు తీసుకెళ్లారు. విద్యార్థులపై అక్రమ కేసులు బనాయించారని, కులం పేరుతో దూషించినట్లు కొన్ని కేసులు బలవంతంగా పెట్టించారని ఆమె వివరించారు దీనిపై స్పందించిన ఆమె సమగ్ర విచారణ జరిపి విద్యార్థులపై అక్రమ కేసులు వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. న్యాయబద్ధంగా సమగ్ర విచారణ జరిపి కేసులను త్వరితగతిన చేదించాలన్నారు. పోలీస్ శాఖ పై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని నిలబెట్టాలని, పోలీస్ శాఖలో సమస్యలని పరిష్కరిస్తామన్నారు.

# మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి అక్రమాలపై దర్యాప్తు జరపాలి

## - జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి




ఒంగోలు, మేజర్‌న్యూస్ : గత ఐదు సంవత్సరాల కాలం లో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి చేసిన అవినీతి, అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈనెల 23వ తేదీన ఒంగోలు పట్టణంలోని రంగా భవన్ లో ప్రకాశం జిల్లాలో అక్రమాలు అవకతవకలపై జరిగిన మీడియా సమావేశంలో జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి తోపాటు ఒంగోలు సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొల్లా మధు, రిటైర్డ్ అడిషనల్ యస్.పి సుంకర సాయి బాబు, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెల్ల సుబ్బారావు, సుపరిపాలన వేదిక ఉపాధ్యక్షులు డాక్టర్ కంచర్ల సుబ్బారావు, ప్రముఖ అడ్వకేట్ ఎన్. దేవ కుమారి తదితరులు ప్రసంగించారు. వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ బాలినేని శ్రీనివాస రెడ్డి అనుచరులు భూకబ్జాలు చేస్తూ దొంగ రిజిస్ట్రేషన్ లతో ఒంగోలు పట్టణాన్ని భయానక వాతావరణాన్ని సృష్టించారన్నారు. వీటి పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన సిట్ దర్యాప్తును వేగవంతం చేసి నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. పోతురాజు కాలువ ఆధునీకరణ కోసం 90 కోట్లు కేటాయించిన టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టరు మధ్యలోనే ఆ పని నిలిపి వేశారని, నిర్మించిన సైడ్ వాల్స్ వర్షాలకు కూలిపోయాయని తెలిపారు. పోతురాజు కాలువ అవకతవకల పై లోకయుక్త లో కేసు నమోదు అయ్యి విచారణ జరుగుతుందన్నారు. బాలినేని శ్రీనివాస్ రెడ్డి బంధువు నిర్మిస్తున్న విల్లాల లెవలింగ్ కోసం అక్రమంగా కోట్లాది రూపాయల గ్రావెల్ తరలించటం,విల్లాల నిర్మాణ స్థలంలో వాగు పోరంబోకును కలుపుకోవటం పై దర్యాప్తు జరగాలన్నారు. ఇసుక, మట్టి, గ్రానైట్ అక్రమ తవ్వకాలపై భారీ ఎత్తున అవినీతి జరిగిందన్నారు. గత రెండు దశాబ్దాల కాలంగా ఒక్క భారీ పరిశ్రమ ప్రకాశం జిల్లాకు రాలేదని బాలినేని శ్రీనివాస్ రెడ్డి అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా పేకాట, బెట్టింగ్ లాంటి వ్యసనాలకు లోనై రాజకీయాలను బ్రస్టు పట్టించారన్నారు. ఒంగోలు పట్టణ నీటి సరఫరా కోసం మూడు సంవత్సరాల క్రితం 335 కోట్లు కేటాయించినా నేటికీ వినియోగనికి రాలేదన్నారు. వెలిగొండ ప్రాజెక్ట్ నేటికీ పూర్తి కాలేదని దాదాపు పదివేల మంది నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించలేదన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టులో గేట్లు కొట్టుకుపోతే వాటిని సైతం నేటికీ పునరుద్ధరించలేదన్నారు. 80 శాతం పైగా పూర్తి అయిన టిట్కో ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వలేదన్నారు. ఒంగోలు నగరానికి దూరంగా 450 ఎకరాలు మార్కెట్ ధర కన్నా రెట్టింపు ధరలతో కొనుగోలు చేసి హడావుడిగా 25 వేల పట్టాలు ఇచ్చారని ఇందులో 50 కోట్ల రూపాయలు చట్టబద్ధ దోపిడీ జరిగిందన్నారు. సుపరిపాలన ఉపాధ్యక్షులు డాక్టర్ కంచర్ల సుబ్బారావు ప్రసంగిస్తూ కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలుపుతామని ఎన్నికల సందర్భంగా నేటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. తద్వారా రామాయ పట్నంలో ఓడరేవు ప్రకాశం జిల్లాలోకి రావటం వలన పరిశ్రమలు వచ్చి ఉపాధి లభి స్తుందని, దొనకొండ పారిశ్రామిక నడవ మరియు కనిగిరి పారిశ్రామిక వాడ కేంద్ర ప్రభుత్వం ద్వారా త్వరగా అమలు లోకి తీసుకుని వచ్చి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ జిల్లాలో వెటర్నరీ కాలేజీ, అగ్రికల్చర్ కాలేజి లను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు. ఒంగోలు సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు కొల్లా మధు ప్రసంగిస్తూ 136 సంవత్సరాల చరిత్ర గల ఒంగోలు మున్సిపాలిటీ 25 సంవత్సరాల కార్పొరేషన్ నేడు నీటి సమస్య, రోడ్ల సమస్యలతో సతమతమవుతున్నదని అన్నారు. ప్రకాశం జిల్లాలో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రముఖ న్యాయవాది ఎన్. దేవ కుమారి ప్రసంగిస్తూ ఒంగోలు కార్పొరేషన్ నగర ప్రజలకు కనీస సౌకర్యాలు కూడా కల్పించలేకపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అధిక పన్నులు వసూలు చేస్తూ తక్కువ సౌకర్యాన్ని కల్పిస్తుందన్నారు. ఒంగోలు పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు ప్రసంగిస్తూ ప్రకాశం జిల్లా కరువు జిల్లాగా మారి వలసల కేంద్రంగా రూపొం దిందని, పారిశ్రామిక అభివృద్ధి ద్వారానే వలసలను నివారించగలుగుతామని అన్నారు. గత పాలకుల అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారని నేటి పాలకులు అభివృద్ధి పాలన చేస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# హోం మంత్రికి ధన్యవాదాలు

- ఈపురుపాలెం యువతి హత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి
- మీడియాతో తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు రావుల పద్మజ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈపురుపాలెం యువతి హత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలని, 36 గంటల్లోనే నిందితులను పట్టుకోవడంపై రాష్ట్ర హోం మంత్రి అనితకు తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు రావుల పద్మజ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆదివారం ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ కేసుకు సంబంధించి మాట్లాడారు. చీరాల మండలం ఈపురుపాలెంలో సుచరిత అనే మహిళపై ఆమె బహిర్భూమికి వెళ్ళగా ముగ్గురు యువకులు ఆమెను పొదల్లోకి తీసుకుని వెళ్లి అత్యాచారం చేసి హత్య చేయడం జరిగింది. ఆ కుటుంబానికి తెలుగు మహిళల తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదే విధంగా సంఘటన జరిగిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి రాగా హోం మంత్రి అనిత వెంటనే స్పందించి ఆ ప్రదేశానికి వెళ్లి నిందితులను 48 గంటల్లోనే పట్టుకోవాలని పోలీసులకు ఆదేశించారు. 36 గంటల్లోనే నిందితులను అరెస్టు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా మహిళలకు రక్షణ, భద్రత కల్పిస్తామని తెలియజేసిన హోం మంత్రి అనితకు తెలుగు మహిళలు తరపున ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే నిందితు లను వెంటనే అరెస్ట్ చేస్తున్నారు. గత ప్రభుత్వ ంలో ఎప్పుడు కూడా ఇలాంటి ఘటనల్లో నిందితులను పట్టుకున్న దాఖలాలు లేవన్నారు. దిశా దశ లేని దిశా చట్టాన్ని తీసుకొచ్చి మహిళలను మోసం చేశారన్నారు. ఏ ఒక్క మహిళలకు కూడా న్యాయం దొరకలేదని అది కౌన్సిలింగ్ మాత్రమే ఉపయోగపడిందని అన్నారు. మహిళలు అందరి తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. ఎవరైనా నిందితులు తప్పు చేస్తే శిక్ష పడుతుందని భయం కలిగే విధంగా చర్యలు ఉంటాయన్నారు. నిందితుడు తప్పు చేయటానికి భయపడతాడు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి వారి కుటుంబానికి రూ 10 లక్షలు అందించినందుకు నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి బీరంఅరుణారెడ్డి, రాష్ట్ర తెలుగు మహిళ కార్య నిర్వాహక కార్యదర్శి టి.అనంతమ్మ, ఒంగోలు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు నిడమానూరి పావని, నగర తెలుగు మహిళ అధ్యక్షురాలు సునీత, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ పురుషుల హాకీ జట్టు ఎంపిక



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా సీనియర్ పురుషుల హాకీ జట్టు ఎంపికలు జరిగాయని జిల్లా హాకీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ తిరుమల శెట్టి రవికుమార్ తెలిపారు. ప్రతిపగల క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేస్తామని ఎంపికైన జట్టు ఈనెల 27 నుండి 30 వరకు శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల హాకీ ఛాంపియన్ షిప్‌లో జిల్లా జట్టు పాల్గొంటుందని కార్యదర్శి ఏ.సుందరామిరెడ్డి తెలిపారు. జిల్లా జట్టు ఎంపికను అసోసియేషన్ సభ్యులు పి.రవి, వై.మాధవరావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఆకుల బ్రహ్మయ్య, హాకీ క్లబ్ మైనంపాడు వైస్ ప్రెసిడెంట్ వి.హెచ్. వెంకటేశ్వర్లు, ఆకుల పూర్ణ, ఉమామహేశ్వరరావు, స్వర్ణకుమారి, సీనియర్ హాకీ ప్లేయర్స్ కె. వీరాంజనేయులు, పి.నవీన్ పాల్గొన్నారు.

# వైసీపీ పార్టీకి అక్రమం గా కేటాయించిన భూములను ప్రభుత్వం రద్దు చేయాలి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: దేశము లోని ప్రాంతీయ పార్టీలలో అత్యంత ధనిక పార్టీ గా ఉన్న వైసిపి కి,26 జిల్లాల్లో అత్యంత విలువైన 42 ఎకరాల భూమిని,ఎకరాకు కేవలము వెయ్యి రూపాయలు చొప్పున 33 సంవత్సరాలు కు లీజు కు ఇవ్వడం జగన్ అధికార దుర్వినియోగానికి ని దర్శనమని సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాస్ రావు విమర్శించారు. ఆదివారం భట్టిప్రోలు లో విలేకరులతో మాట్లాడుతూ దేశంలో అత్యంత ధనిక రాజకీయ నేత జగన్ రూ 1000 కోట్ల విలువజేసే ప్రభుత్వ భూమిని కారు చౌకగా పార్టీ కార్యాలయాల పేరుతో దోపిడీ చేయడం మహా నేరమని, అనుమతులు లేకుండా కట్టిన పార్టీ కార్యాలయాల ను ప్రభుత్వ వైద్యశాల లుగా మార్చాలని కాపు ఉద్యమ నేత శ్రీనివాసరావు సిఎం చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ భూమిని దోపిడీ చేయడం లో దేశంలో జగన్ మొదటి స్థానం లో ఉండడం సిగ్గుచేటని శ్రీనివాస రావు పేర్కొన్నారు.

# సమాజ సేవలో ముందుంటాం

## - లయన్స్ ఇంటర్నేషనల్ రీజనల్ చైర్మన్ డా. షేక్ న్యామతుల్లా భాషా




ఒంగోలు, మేజర్‌న్యూస్: సామాజిక సేవలో లయన్స్ ఇంటర్నేషనల్ ఎల్లప్పు డు ముందడుగులోనే ఉంటుందని లయన్స్ ఇంటర్నేషనల్ రీజనల్ చైర్మన్ డాక్టర్ షేక్ న్యామతుల్లా భాష పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఈస్ట్ కేబి రెస్టారెంట్ ఎదురుగా ఉన్న బ్రిలియంట్ టెక్నాలజీస్ కాన్ఫరెన్స్ హాల్లో లైన్స్ ఇంటర్నేషనల్ రీజినల్ కాన్ఫరెన్స్‌లో బెస్ట్ జోన్ చైర్మన్,బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డ్స్ ఫంక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవే లక్ష్యంగా లయన్స్ సభ్యులు చేస్తున్న కృషిని కొనియాడారు. తారా తమ్యం బేధం లేకుండా సమాజంలోని అనేక వర్గాల ప్రజలకు మనం అందిస్తున్న సేవలు నేడు ఎంతో మంది నూతన సభ్యులకు స్ఫూర్తి దాయకం అన్నారు. సమాజంలో సేవలు అందించే వ్యక్తులను రోజురోజుకు పెంపొందించడం ద్వారా పేదరికం రూపుమాపడంలో ప్రభుత్వాలకు లయ న్స్ కూడా సహకారం అందిస్తుంది అన్నారు. రీజియన్ పరిధిలోని జోన్ -1 చైర్మన్ లయన్ సిహెచ్ శ్రీనివాసరెడ్డి, ఒంగోలు లెజెండరీ సిటి జన్స్, ఒం గోలు సిటిజన్స్, ఒంగోలు కలాం ప్రకాశం, ఒంగోలు వెంకట రమణ, జూన్ 2 చైర్మన్ ఎన్ అనుదీప్, లయన్ చీమకుర్తి గెలాక్సీ, లైన్స్ క్లబ్ చెమకుర్తి ,చీమకుర్తి గెలాక్సీ , ఒంగోలు ఎలైట్ సిటిజెన్స్, జోన్ 3 చైర్మన్ ఎం. రామా ంజనేయులు లైన్స్ క్లబ్ దర్శి టౌన్, దర్శి, కంభం, కురిచేడు, దర్శి స్నేహ లైన్స్ క్లబ్, ఒంగోలు సిటిజన్స్ క్లబ్ లయన్ నైనాల రామకృష్ణ ప్రజానీకానికి లైన్స్ క్లబ్ తరఫున అందించిన సేవలను కొని యాడారు. అనంతరం ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లాలో ఉన్న అన్ని లైన్స్ క్లబ్, పి.ఎస్.టిలు, జోన్ చైర్మన్‌లు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ ప్రకాష్‌రావు, శిద్ధా సూర్యప్రకాశ్, నామినేని మోహన్‌రావు తది తరులు పాల్గొన్నారు.



## దామచర్ల సత్యకు ఘన సత్కారం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన జరుగుమల్లిలో హరిజనవాడలో అమ్మవారి సందర్భంగా రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య ఆహ్వానం ఈ కొలుపులకు ఆదివారం ఇక్కడికి వచ్చిన దామచర్ల సత్యకు బిజెపి కొండేపి నియోజకవర్గం ఇన్చార్జ్ బాలకోటయ్య దామచర్ల సత్యకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకుడు డి.సుబ్బారెడ్డి, మండల టిడిపి కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు పాల్గొన్నారు.





## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతంలో దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు నగరంలోని 14వ డివిజన్ సంతపేట నందు బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ పాల్గొన్నారు. ముందుగా నిర్వహకులు దామచర్లకు సాదర స్వాగతం పలికారు. అనంతరం జరిగిన పూజా కార్యక్రమాల్లో దామచర్ల పాల్గొన్నారు.



## నూకసాన్ని కలిసిన ఎస్‌టియు నేతలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ :ప్రకాశం జిల్లా టీడీపీ అధ్యక్షులు నూకసాని బాలాజీను ఆదివారం స్టేట్ టీచర్స్ (ఎస్‌టియు) యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. టిడిపి కార్యాలయంలో కలిసి వాళ్ళు ఎదుర్కొంటున్న పలు సమస్యలను నూకసాని దృష్టికి తీసుకెళ్లారు. వారి సర్వీస్ రూల్స్‌కు సంబంధించిన విషయాలను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించవలసిందిగా కోరారు. ప్రధానంగా 117 జీవో రద్దు చేయాలని, యూనిఫైడ్ సర్వీస్ రూల్స్ పాటించాలని, ప్లస్ 2 స్కూల్స్‌కి స్టాఫ్‌ను ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో సన్న బియ్యం సప్లై చేస్తూ మెనూలో మార్పులు తీసుకు రావలసిందిగా విజ్ఞప్తి చేశారు. అనంతనం నూకసానికి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో నేతలు సత్కరించారు.

## మంత్రి గొట్టిపాటిని అభినందించిన గ్రానైట్ అసోసియేషన్ సభ్యులు

పంగులూరు, మేజర్ న్యూస్: ముప్పవరం లోని మండల తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్ ను గ్రానైట్ అసోసియేషన్ సభ్యులు కలసి అభినందనలు తెలిపారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ మంత్రిగా గొట్టిపాటి సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి చెందాలని , గ్రానైట్ పరిశ్రమకు కూడా నూతన ప్రభుత్వం చేయూతని అందించాలని గ్రానైట్ అసోసియేషన్ సభ్యులు గొట్టిపాటిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ జగన్ విధ్వంసకర పాలన రాష్ట్రం పదేళ్లు వెనక్కి పోయింది అన్నారు. అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు



ఎదుర్కొన్నారు అన్నారు. జగన్ రెడ్డి అరాచక పాలనలో గ్రానైట్ పరిశ్రమ సంక్షోభంలో పడింది అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి గ్రానైట్ పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. దీంతో గ్రానైట్ అసోసియేషన్ సభ్యులంతా మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు అభినందన తెలిపారు.

## కూటమి విజయంపై తెలుగు యువత విజయోత్సవ ర్యాలీ

తర్లుపాడు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగు యువత ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా యూత్ నాయకులు విజయోత్సవ ర్యాలీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి కుమారుడు రోహిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ముందుగా స్థానిక బస్టాండ్ సెంటర్లో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం గ్రామ పురవీధులలో డీజేలతో ప్రజా చైతన్ కొలిపే పాటలతో, నినాదాలతో జై కొట్టుకుంటూ, ప్రజలకు అభివాదం చేసుకుంటూ ర్యాలీ ఘనంగా కొనసాగింది. ఈ ర్యాలీలో టిడిపి నాయకులు ఈర్ల వెంకటయ్య, కే.కాశీశ్వర రెడ్డి, మండల మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు టి.వెలుగొండ రెడ్డి, టౌన్ టిడిపి అధ్యక్షుడు గౌతకట్ల సుబ్బయ్య యాదవ్, మండల యూత్ నాయకుడు మేకలవెంకట్ యాదవ్, ఎస్‌కే ఖాదర్బాషా, ఎస్.కె మహబూబ్బాషా, వనపర్తి నాగేంద్ర, పి.జాన్ బనియన్, జనసేన పార్టీ నాయకుడు వెలుగు కాశిరావు, ఈర్ల శ్రీనివాసులు, గాయం లక్ష్మిరెడ్డి, ఎస్‌కే అఫ్రోజ్, ఎస్.కె ఖాసీం వలి, కేసిహెచ్ శ్రీనివాసులు, ఏ.బాలకోటయ్య, జి.వెంకటేశ్వర్లు, వి.వెంకటరెడ్డి, ఈర్ల పెద్ద కాశయ్య, బి.వెంకటనారాయణ, బి.మూగయ్య, కుందూరు చిన్న కాశిరెడ్డి, జి.నరసింహ, టిడిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.







## ప్రసన్న చెన్నకేశవ స్వామి ఆలయాన్ని దర్శించుకున్న మంత్రి స్వామి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దావగూడూరు గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ బాల వీరాంజనేయ స్వామి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. అయితే పూజ కార్యక్రమం మంత్రి స్వామి వారికి దామచర్ల సత్యకు ఘనంగా సత్కరించారు. ఆలయ అభివృద్ధికి టిడిపి ప్రభుత్వం పని చేస్తుందని మరోసారి మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చదలవాడ బ్రహ్మేంద్ర, కంచర రామకృష్ణ, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

## మంత్రి డాక్టర్ స్వామిని కలసిన టిడిపి ఎమ్మార్పీఎస్ నాయకులు

మద్రిపూడి, మేజర్ న్యూస్: రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, విభిన్న ప్రతిభావంతులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ సచివాలయం మరియు గ్రామ వాలంటీర్ శాఖ మంత్రివర్యులు డాక్టర్ శ్రీ డోలబాల వీరాంజనేయ స్వామిని ఆదివారం మంత్రి స్వామి స్వగృహమైన నాయుడుపాలెంలో శాలువా బుకేతో సన్మానం చేశారు, ఈ కార్యక్రమంలో మద్రిపూడి మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గురిజాల పోలయ్య టిడిపి ఎస్సీ విభాగం నాయకులు గురిజాల రాజు గురిజాల ప్రసాద్ జిల్లా మాదిగ జర్నలిస్టు ఫొరం అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ తదితరులు కలిశారు,



## ఘనంగా గానాల రామమూర్తి వర్ధంతి వేడుకలు

పొదిలి, మేజర్ న్యూస్ :విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక విశ్వబ్రాహ్మణ ఆరామ క్షేత్రంలో పొదిలి పండిత రావుసాహెబ్ గానాల రామమూర్తి వర్ధంతిని స్థానిక విశ్వబ్రాహ్మణ ఆరామ క్షేత్రం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు సామంతపూడి నాగేశ్వరరావు మాట్లాడుతూ రామమూర్తి సేవలలు మరువలేనివని అన్నారు. విశ్వబ్రాహ్మణలను ఓ.సి నుంచి బి.సి జాబితాలో చేర్పించేందుకు ఎనలేని కృషి చేశారని కొనియాడారు.విశ్వబ్రాహ్మణ సామాజిక,ఆర్థిక పురోగతికి ఎంతగానో తొడ్పడ్డారని పేర్కొన్నారు. తొలుత పలువురు విశ్వ బ్రాహ్మణులు గానాల రామమూర్తి చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు



నుతక్కి నాగేశ్వరరావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వినుకొండ శ్యామల మల్లిఖార్జునరావు, చంద్ర, కొటయ్య, సుర్యం, కళ్యాణ్, బాలరంగాచారి, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఐక్యత కోసం పోరాడిన వ్యక్తి శ్యాం ప్రసాద్ ముఖర్జీ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: బలిదాస్ దివస్ సందర్భంగా గిద్దలూరు ప్రభుత్వ హాస్పిటల్‌లోని డాక్టర్ ఆయుష్ హాస్పటల్ సిబ్బందితో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు పిడతల రమేష్ రెడ్డి,సీనియర్ నాయకుడు రెడ్డి మల్లారెడ్డి కలిసి రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్ పంచి పెట్టారు. గిద్దలూరు బిజెపి నాయకులు, ప్రకాశం జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దూదేకుల బాదుల్లా,గిద్దలూరు ఓబీసీ మోర్చా టౌన్ అధ్యక్షుడు కొప్పుల నర్సింహులు, గిద్దలూరు రూరల్ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వర్ర ఆంజనేయులు పాల్గొన్నారు.



## మైలవరంలో మొక్కులు తీర్చుకున్న టిడిపి శ్రేణులు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ముఖ్యమంత్రిగా చంద్రబాబు, సంతనూతలపాడు ఎమ్మెల్యేగా బి.ఎన్.విజయ్‌కుమార్ విజయం సాధించినందుకు చీమకుర్తి మండలంలోని మైలవరంలో పోలేరమ్మ ఆలయంలో ఆదివారం టిడిపి శ్రేణులు మొక్కులు తీర్చుకున్నారు. తొలుత పోలేరమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో 101 టెంకాయలు కొట్టి టిడిపి శ్రేణులు మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, టిడిపి నాయకులు వేల్పుల శ్రీనివాసరావు, ఒరిగంటి ఫణికుమార్, పులికొండ, మైలవరం టిడిపి నాయకులు బెల్లం శ్రీను, బెల్లం కోటేశ్వరరావు, తక్కెళ్ల తిరుపతయ్య, జొన్నలగడ్డ సుబ్బారావు, ఎం.కోటేశ్వరరావు, ఆవధారి వెంకట సుబ్బయ్య, కిలారి హనుమంతు, కిలారి తిరుపతయ్య, కర్లపూడి కొండలరావు, గంగవరపు శంకర్, ముప్పా వెంకట్రావు, ఆవధారి సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

**– పోలేరమ్మ అమ్మవారికి పొంగళ్లు...**

మండలంలోని మైలవరంలోని పోలేరమ్మ అమ్మవారికి ప్రతి సంవత్సరం ఆనవాయితీగా ఈ సంవత్సరం గ్రామస్తులతో కలసి మేళతాళలతో ఊరేగింపుగా సి.హెచ్.రమేష్ ధర్మపత్ని సుధా, ఒరిగంటి ఫణికుమార్, ఒరిగంటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ప్రసన్న నేతృత్వంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పోలేరమ్మ అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తక్కెల తిరుపతయ్య, జొన్నలగడ్డ సుబ్బారావు, తక్కెళ్ల ఏడుకొండలు, కిలారి ఆంజనేయులు, ఆవధారి వెంకటసుబ్బయ్య, ఎం.వెంకటేశ్వర్లు, కె.కొండలరావు, మార్తా రామకోటయ్య, కె.సుబ్రహ్మణ్యం, కిలారి నారాయణ, ఎం.శ్రీనివాసరావు, తిరుపతయ్య, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



## చీమకుర్తి బస్టాండ్‌లో 'ఆటోవాలా' ల ఇష్టారాజ్యం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి బస్టాండ్ సెంటర్‌లో ఆర్టీసి బస్సులో ఎక్కడానికి ప్రయాణికులు నానా కష్టాలు పడుతున్నారు. ఒంగోలు వైపు వెళ్లే ప్రయాణికులు ఆర్టీసి బస్సుల కోసం ఎదురుచూస్తుంటారు. బస్సులు రాగానే "ఆటోవాల" లు బస్సులకు అడ్డంగా పెట్టి ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. ఒంగోలు వైపు వెళ్లే ప్రయాణికులు ఎక్కువ మంది ఉండటం, ఆటోవాలాలు ప్రయాణికుల ఎక్కించుకోవటంతో ఆర్టీసి ఆదాయానికి భారీగా గండిపడుతుంది. ఆటోవాలలు ప్రయాణికులను ఇబ్బంది పెట్టకుండా పోలీసులు, ఆర్టీసి డిపార్ట్‌మెంట్ చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# పోలేరమ్మ ఆలయంలో మంత్రి స్వామికి ఘనసత్కారం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న పోలేరమ్మ దేవస్థానం ఆలయంలో ఆదివారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఈవో ఆర్ శివ శంకర్ రావు తెలిపారు. ఈనెల 21వ తేదీ నుంచి అమ్మవారి ఆలయంలో పోలేరమ్మ తిరునాళ్ళ కార్యక్రమాలు నిర్వహించినట్టు ఆదివారంతో ఈ కార్యక్రమం ముగిసినట్టు అమ్మవారికి పొంగలతో నైవేద్యం కార్యక్రమం చేపట్టినట్టు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అయితే అమ్మవారి ఆలయంలో పూజలు అనంతరం మంత్రి దామచర్ల సత్యకు ఘనంగా శాలువాతో సత్కరించారు. అమ్మవారి ఆశీస్సులతో మళ్లీ ఎన్నో ఉన్నతమైన పదవులు పొందాలంటే ఆకర్షించారు ఆలయ



అభివృద్ధికి టిడిపి ప్రభుత్వంలోని అది సాధ్యమవుతుందని దామచర్ల సత్య ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ రవీంద్రబాబు, మండల టిడిపి నాయకుడు పి.పెదబాబు, కామేపల్లి మాజీ సర్పంచ్ ఏలూరి రాంబాబు, డి.సుబ్బారెడ్డి, ఎన్.సోమయ్య పాల్గొన్నారు.



## శ్యాం ప్రసాద్ ముఖర్జీకి బిజెపి నాయకులు ఘననివాళి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: డాక్టర్ శ్యామ ప్రకాష్ ముఖర్జీ 81వ వర్ధంతి సందర్భంగా ఆయనకు గిద్దలూరు పట్టణ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, అసెంబ్లీ కో కన్వీనర్ గుమ్మా రాముడు, జిల్లా ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య, జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ ఆర్.కాసులు, ఇంఛార్జి బండారు జయ ప్రసాద్, జిల్లా ఓబిసి మోర్చ్ కార్య వర్గ సభ్యులు వీర చక్రం, గిద్దలూరు రూరల్ అధ్యక్షులు కె.తిరుపాల్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, పట్టణ జనరల్ సెక్రెటరీ మునగనూరి రామకృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు రమణ, రమేష్, రాచర్ల మండలం మైనార్టీ అధ్యక్షులు షేక్ వలి, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, సురేష్, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ మాట్లాడుతూ కాశ్మీర్‌కు స్వయం ప్రతి పత్తి 370 ఆర్టికల్ రద్దును వ్యతిరేకంగా ఉద్యమం ఉధృతం చేశారు. ఆయనను అప్పటి ప్రభుత్వం జైల్‌లో నిర్బంధించి అనుమానాస్పద మృతి చెందాడు. ఆయన ఆశయాన్ని ప్రస్తుత ప్రభుత్వం 370 ఆర్టికల్ రద్దును చేసి అఖండ భారత్‌ను పునర్నిర్మించారు. అందుకు వారికి బీజేపీ నాయకులు ఘన నివాళులర్పించారు.

## గానాల రామ్మూర్తి ఆశయ సాధన కోసం కృషి చేస్తాం



అద్దంకి, మేజర్ న్యూస్: గానాల రామ్మూర్తి ఆశయ సాధన కోసం ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం పనిచేస్తుందని సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసచారి అన్నారు.విశ్వబ్రాహ్మణ జాతి వంశాధారకుడు మద్రాస్ ఆంధ్ర ఉమ్మడి రాష్ట్రాల మాజీ ఎమ్మెల్సీ గానాల రామ్మూర్తి 88వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడ మైనది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ గత 50 ఏళ్ళ క్రితమే విశ్వబ్రాహ్మణులకు రాజకీయ ప్రాముఖ్యతను ఇచ్చిన ఘనుడు నేటి రాజకీయ పార్టీలు విశ్వబ్రాహ్మణులు విస్మరించటం చాలా బాధాకరం అన్నారు. రామ్మూర్తి చేసిన సేవలను కొనియాడుతూ ఆయన ఆశయ సాధన కోసం ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం పనిచేస్తుందని అన్నారు.అనంతరంవిశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కొనకనమిట్ల మండలం నాగంపల్లి గ్రామానికి చెందిన దొడ్డేటిపల్లి రామ్మూర్తి కి బ్రెయిన్ స్ట్రోక్ ఆపరేషన్ కొరకు ఆర్థిక సహాయము చేశారు. కొనకనమిట్ట మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వీర బ్రహ్మచారి ద్వారా జిల్లా సంఘాన్ని కోరగా. ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలో ఉన్న సంగీయుల ద్వారా 69,066 నగదు సేకరించి ఆదివారం అద్దంకి సంఘ కార్యాలయంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాకమిటీ ఆధ్వర్యంలో దాతలైన ఏలూరి వీర బ్రహ్మచారి,జిల్లా అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసచారి చేతుల మీదగా దొడ్డేటిపల్లి రామ్మూర్తి భార్య రాజేశ్వరికి ఈ నగదును అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కుందుర్తి సీతారామాంజనేయులు, రాష్ట్ర కార్యదర్శి పొన్న పల్లి బ్రహ్మనందం, జిల్లా మహిళా అధ్యక్షురాలు గోనుగుంట రజిని, జిల్లా యూత్ అధ్యక్షులు తువ్వపాటి జనార్ధనా చారి, అద్దంకి కార్యదర్శి ఏలూరి వీర బ్రహ్మచారి, యద్దనపూడి వీర బ్రహ్మచారి, స్థానిక టిడిపి నాయకులు ఏజెండ్ల ఆంజనేయులు, చెన్నుపల్లి కోటిలింగా చారి, ఆళ్లగడ్డ వీర సుందరా చారి, బొప్పూడి వీరప్పయ్య, అద్దంకి పట్టణ మహిళా కార్యదర్శి బాణాల లలిత, స్థానిక సంఘ నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

## నేడు కురిచేడు, దొనకొండ టిడిపి మండలాల సమావేశం



దర్శి, మేజర్‌న్యూస్: కురిచేడు, దొనకొండ మండలాల టిడిపి సమావేశం సోమవారం జరుగుతుందని పార్టీ కార్యాలయం ప్రతినిధి ఎస్‌వి రామయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కూటమినేత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ నాయకత్వంలో సోమవారం ఉదయం కురిచేడు మండల పార్టీ సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దొనకొండ మండల పార్టీ సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. దర్శిలోని ఎల్.పి రోడ్డులో గల గొట్టిపాటి లక్ష్మి నివాసం వద్ద జరిగే ఈ సమీక్షలో మండలంలోని పార్టీ అధ్యక్షులు, వివిద హెూదాల్లో నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా సంఘాల నేతలు, ముఖ్య నేతలందరూ ఈ సమీక్ష సమావేశానికి హాజరుకావాలని కోరారు. భవిష్యత్తులో పార్టీ ప్రతిష్టకు తీసుకోవాల్సిన చర్యలు, మన ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందించాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాలలోని సమస్యలకు పరిస్కారానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పార్టీ నాయకులతో చర్చించనున్నారు. తప్పనిసరిగా నేతలందరూ హాజరు కావాలని కోరారు.



## కాలేజీల సమస్యలు పరిష్కరించాలి

దర్శి, మేజర్‌న్యూస్: జిల్లాలోని డి.ఈ.ఐ.ఈ.డి కాలేజీల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌ని కలసి విన్నవించారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి ప్రజల మనిషి గొట్టిపాటి రవికుమార్‌ని మర్యాద పూర్వకంగా కలిసి డి.ఈ.ఐ.ఈ.డి కాలేజీల సమస్యలు, వాటి పునః ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని విన్నవించారు. అదే విధంగా టీచర్ పోస్టుల భర్తీ గురించి ముఖ్యమంత్రి చంద్ర బాబుకి కృతజ్ఞతలు తెలియచేశారు. మంత్రి సానుకూలంగా స్పందించి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఇస్మాయిల్ మాట్లాడుతూ దర్శి నియోజక అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న గొట్టిపాటి లక్ష్మిని కొనియాడుతూ ఎల్లవేళల తోడుగా అండగా ఉంటామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా బి.ఈ.డి కాలేజీ సెక్రటరీ ఇస్మాయిల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః 24వ తేది సోమవారం 33 కె.వి. చీమకుర్తి విద్యుత్ సబ్ స్టేషన్ నందు నూతన విద్యుత్తు లైన్ వర్క్ జరుగుతుందని, కావున ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు చీమకుర్తి మండల పరిదిలోని కె.వి.పాలెం, ఏలూరివారిపాలెం, గోనుగుంట, రామచంద్రాపురం, పిడతలపూడి, మర్రిపాలెం, ముప్పావారిపాలెం, జి.ఎల్.పురం, బండ్లమూడి, నాయుడుపాలెం, పాటిమీదపాలెం, మంచికలపాడు, ఎర్రగుడిపాడు, తొర్రగుడిపాడు గ్రామాలకు మరియు చీమకుర్తి మరియు నార్త్ సబ్ స్టేషన్ పరిదిలోని చీమకుర్తి పరిశ్రమలకు మరియు ఆర్.ఎల్.పురం పరిశ్రమలకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని, కావున విద్యుత్తు వినియోగదారులు గమనించి సహకరించాలని విద్యుత్తు శాఖ ఇంజనీర్ వి.శ్రీనివాసరావు కోరారు.

# మనసుకు ప్రశాంతతను చేకూర్చేవి ఆధ్యాత్మిక గ్రంథాలు



అద్దంకి, మేజర్ న్యూస్: హైందవ సాంప్రదాయక పరిమళం భారతీయత అని పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి అన్నారు. పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద గల మారంవారి సేవాసదన్ లో సాహితీ మిత్రమండలి వారి ఆధ్వర్యాన ఆత్మీయ పురస్కార సభ ఆదివారం జరిగింది.ఈ సభకు లక్కరాజు చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ముందుగా అక్షరయోధుడు ఈనాడు అధినేత రామోజిరావు కు సభ నివాళి ఘటించింది. అనంతరం పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి మాట్లాడుతూ భారతీయత హైందవ సాంప్రదాయక పరిమళమని,మన ఇతిహాసాలైన రామాయణ, భారతాలు మనిషిలోసౌజన్యాన్ని, సౌశీల్యాన్ని, సౌరభ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు.ఆధ్యాత్మిక గ్రంథాలు మనసుకు ప్రశాంతతను చేకూరిస్తాయని, ధర్మాధర్మ విచక్షణను తెలియజేస్తాయని, మంచి చెడులను వివరిస్తాయని చెప్పారు. ప్రసాదరావు రచించిన బ్రహ్మసూత్రాలు -ఒక పరిచయం, వేదవ్మాయం-ఒక పరిచయం, రఘువంశరాజుల కథలు,శ్రీరామహృదయం గ్రంథాలలోని విషయాలను శతావధాని నారాయణం బాల సుబ్రహ్మణ్యం, డి.వి.యం.సత్యనారాయణ, పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి,లక్కరాజు శ్రీనివాసరావు లు సభకు పరిచయం చేశారు. పోలూరి శివరామప్రసాద రావు ఆధ్యాత్మిక ప్రవచన కర్త యని ,బ్రహ్మ సూత్రాలు, వేదవ్మాయం,ఉపనిషత్తులు,లలిత సహస్రనామాలు,లలితా త్రిశతి,రామాయణ ,భారత, భాగవతాలు, భగవద్గీత, రఘువంశం, శ్రీరామ హృదయం మున్నగు ఆధ్యాత్మిక గ్రంథాలను ఆంధ్రానువాదం చేయడంతో పాటు రసోచితమైన వ్యాఖ్యలతో ,సరళవ్యవహారిక శైలిలో హృదయంగమంగా తెలుగు పలుకు బడులతో పాఠకలోకానికి అందిస్తున్నారని వక్తలు పేర్కొన్నారు. ఆత్మీయపురస్కార గ్రహీత పోలూరి శివరామ ప్రసాదరావును, వారి ధర్మపత్నిని మిత్రమండలి బాధ్యులు చప్పిడివీరయ్య, చుండూరి మురళీసుధాకర రావు, వామరాజు వేంకటేశ్వర రావు,ఓరుగంటి శ్రీనివాస రావు, కోలలపూడి శ్రీనివాస రావు, కంఠంరాజు శివరామ కోటేశ్వరరావు, చిన్నిమురళీకృష్ణ, కుందా సుబ్బారావు, కారుమంచి రమణ, కూరపాటి రామకోటేశ్వరరావులు పట్టు వస్త్రాలతో,సన్మాన పత్రం ఆత్మీయంగా సత్కరించారు. పద్యం పుట్టిన గడ్డపైన,ఎర్రాప్రెగ్గడ నడయాడిన నేలపైన పురస్కారం అందుకోవడం ఒక భాగ్యంగా భావిస్తున్నానని ప్రసాదరావు అన్నారు.

# రోటరీ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



పంగులూరు, మేజర్ న్యూస్: ఎన్నో సంవత్సరాలగా పంగులూరు రోటరీ క్లబ్ ద్వారా కంటి వైద్య శిబిరాలు నిర్వహించి వేలాదిమంది పేద ప్రజలకు కంటి శుక్లము ఆపరేషన్ ఉచితంగా చేయుస్తున్నామని రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు క్యాంప్ ఇంచార్జ్ చిలుకూరు వీరరాఘవయ్య, క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కరణం హనుమంతరావు షేక్ కలేషావళి తెలిపారు. రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఆవరణలో ఆదివారం పంగులూరు గ్రామంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి 380 మంది హాజరైయ్యారు. వీరిలో 220 మందిని కంటి శుక్లముల ఆపరేషన్ల కోసం ఎంపిక చేసినట్లు రోటరీ బాధ్యులు తెలిపారు. ఈ సందర్భంగా చిలుకూరి వీరరాఘవయ్య మాట్లాడుతూ, గత 16 సంవత్సరాలుగా పంగులూరు రోటరీ క్లబ్ అనేక కంటి వైద్య శిబిరాలను నిర్వహించి, వేలాదిమంది పేద ప్రజానీకానికి ఉచితంగా కంటి శుక్లముల ఆపరేషన్లు చేయిస్తున్నామని, ఇందుకు శంకర్ కంటి వైద్యశాల , పెదకాకాని గుంటూరు వారి సహకారంతో ఉందన్నారు. పేద ప్రజానీకానికి సేవలందించడంలో క్లబ్ సభ్యుల సహకారం మరువలేనిదని అన్నారు. క్లబ్ ఉన్నతాధికారులు కూడా పంగులూరు క్లబ్ కు ఎంతో సహకరిస్తున్నారని, మీరందరి సహాయ సహకారాలతోనే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో కూడా అనేక కార్యక్రమాలు నిర్వహించడానికి అందరు సహకారం అవసరం అని కోరారు. శుక్లముల ఆపరేషన్లకు ఎంపికైన వారందరూ సకాలంలో హాజరై శుక్లముల ఆపరేషన్లు చేయించుకోవాలని కోరారు అధ్యక్ష కార్యదర్శు లు కరణం హనుమంతరావు కాలేశావళి కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం వెంకటేశ్వర్లు, ఫీల్డ్ వర్కర్ రాంబాబు, రోటరీ సభ్యులు డాక్టర్ బత్తుల వీరనారాయణ, పోలిశెట్టి సీతారామయ్య, పెంట్యాల జగదీశ్వరరావు, వెంకట రామారావు, పోతిని ప్రసాద్, జాగర్లమూడి సుబ్బారావు (జే కే సి), చిలుకూరి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ జెడ్పిటిసి సుబ్బారావును పరామర్శించిన మంత్రి గొట్టిపాటి

పంగులూరు, మేజర్‌న్యూస్: అనారోగ్యంతో బాధపడుతూ ఒంగోలు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జె పంగులూరు మండల మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కరి వెంకట సుబ్బారావు ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరామర్శించారు. ఆరోగ్యం గురించి సుబ్బారావును వాకబు చేశారు. త్వరగా ఆరోగ్యం కోలుకోవడానికి అవసరమైన వైద్య చికిత్సలు నిర్వహించాలని డాక్టర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు.

# జాతీయవాద దర్శనికులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ



అద్దంకి, మేజర్ న్యూస్: జాతీయ సమైక్యత కోసం పట్టుదలతో పనిచేసి దేశంలో బలమైన రాజకీయ ప్రత్యామ్నాయ మార్గం చూపించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని పలువురు భాజపా నేతలు అన్నారు.రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం ఆదివారం ఉదయం శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ ని పురస్కరించుకుని అద్దంకి రేనింగవరం రహదారిలోని వ్యవసాయ క్షేత్రం వద్ద జరిగిన కార్యక్రమంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అద్దంకి మండల కన్వీనర్ మంచెల సుబ్రహ్మణ్యం అధ్యక్షతన కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ పరుచూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు నేతలు మాట్లాడారు. ఆయన చేసిన పోరాటాలు త్యాగాల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్టిజన్ సెల్ కన్వీనర్ కొండముది బంగారు బాబు, రాష్ట్ర యువమోర్చా కార్యవర్గ సభ్యులు కమదాని శ్రీరామ్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శులు మంగమూరి సురేష్, అంజయ్య,కిసాన్ మోర్ఛ జిల్లా కోశాధికారి గుడిమెట్ల అశోక్, కొరిసపాడు మండల అధ్యక్షులు పల్లపోతుల రమేష్, బల్లికురవ మండల అధ్యక్షులు కోటిరెడ్డి, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చక్రవరం రామాంజనేయ రాజు, రాష్ట్ర సీనియర్ నాయకులు తమ్మన శ్రీనివాసరావు, బిజెపి సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు పి రవితేజ, సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి , పి నరసింహారావు, దినేష్ రాఘవ రాజు, మహిళా నాయకురాలు రూపాంజలి, బాపయ్య తదితరులు పాల్గొన్నారు.



# పూర్వపు విద్యార్థులచే డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహావిష్కరణ

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః 1985-86వ సంవత్సరం 10వ తరగతి పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆదివారం చీమకుర్తి హైస్కూలులో ఘనంగా నిర్వహించారు. పూర్వపు విద్యార్థులు అలనాటి అనుభవాలను ఒకరికొకరు పంచుకొని ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాటి గురువులను ఘనంగా సన్మానించు కోవటం జరిగింది.



పూర్వ విద్యార్థుల కమిటీ ఆధ్వర్యంలో హైస్కూలులో భారతరత్న మాజీ రాష్ట్రపతి డాక్టరు.సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాన్ని ఆవిష్కరించటం జరిగింది. అంతే కాకుండా భవిష్యత్తులో పూర్వపు విద్యార్థుల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిద్దామని తీర్మానించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థి సంఘం కార్యవర్గ సభ్యులు మారం వెంకారెడ్డి, గొల్లపూడి వెంకట్రావు, ముప్పూరి రంగారావు, గోపవరపు శ్రీనివాసరావు, థామస్, బొక్కా రత్నం, సుబ్బమ్మ, కోటమ్మ, రాజ్యలక్ష్మి, హెబ్సిబా మరియు 100 మంది పూర్వపు విద్యార్థులు పాల్గొనటం జరిగింది.

# సముద్రంలో ఇద్దరు గల్లంతు

## - మృతులు మంగళగిరి స్వర్ణకార్మికులుగా గుర్తింపు






వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రామాపురం సముద్ర తీరాన మరో విషాదం చోటు చేసుకుంది. గుంటూరు జిల్లా మంగళగిరి నుంచి సరదాగా గడపడానికి 12 మంది స్వర్ణ కార్మికులు వచ్చినట్లు సముద్రంలో మునుగుతుండగా ఇద్దరు యువకులు అలల తాకిడికి కొట్టుకుపోతున్న సమయంలో తోటి స్నేహితులు బయటకు లాక్కొచ్చారు. వారి పరిస్థితి విషమంగా ఉండటంతో చీరాలలోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లాగా వారు అప్పటికే మృతి చెందారు. పడవల బాల సాయి, కొసనం బాల నాగేశ్వరరావు ఇద్దరినీ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# జిల్లా గ్రంథాలయంలో చదవడం మాకిష్టం

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని జిల్లా గ్రంథాలయంలో ఉపగ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి ఆధ్వర్యంలో ఆదివారం చదవటం మా కిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలతో పుస్తక పఠనం చేయించడం జరిగింది. తదుపరి మంచికంటి వెంకటేశ్వరరెడ్డి పిల్లలతో వినోద కథలు పుస్తకాలు, మంచి పుస్తకాలు, చావలి సుధాకర్ పిల్లలతో కథలు చదివించడం, కథలు చెప్పించడం జరిగింది. పట్టణంలోని మేఘా ఇ.యన్.టి. హాస్పిటల్ డాక్టర్ కొర్రపాటి సుధాకర్ ఈ ఆదివారం 5 గురు పిల్లలకు సభ్యత్వం ఇవ్వటం జరిగింది. పిల్లలకు గ్రంథాలయ సభ్యత్వ రుసుం ఉచితంగా ఇచ్చి ప్రోత్సహించిన డాక్టర్ సుధాకర్‌కి బొమ్మల కోటేశ్వరి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది కె.సంపూర్ణమ్మ, యస్.అనిల్, పాఠకులు పాల్గొన్నారు.



# పట్టభద్ర సంఘం విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ

వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని జీవీకేసి ఎమ్ ఫర్ సేవ బాలుర వసతి గృహం విద్యార్థులకు పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా కొత్తగా జాయిన్ విద్యార్థులతో పరిచయ కార్యక్రమం నిర్వహించి వారందరికీ కూడా స్వామి దయానంద సరస్వతి ఆశయంతో మంచి క్రమశిక్షణ అలవర్చుకొని విద్యలో ఉన్నత చదువు చదువుకొని, అత్యున్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నానని అన్నారు. ఉన్నత ఆశయంతో కీర్తిశేషులు శ్రీనివాసులు ఏర్పాటు చేసిన ఈ వసతి గృహం పేద విద్యార్థులకు వరంగా మారిందని, దూర ప్రాంతాల వారు కూడా ఇక్కడకు వచ్చి బిబి ఎహ్‌లో విద్య అభ్యశిస్తున్నారని అన్నారు. పట్టభద్రుల సంఘం సభ్యులు ఎప్పుడు కూడా మీ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటుకు ముందు ఉంటుందని అన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి సుంకర వెంకట లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ క్రమశిక్షణ గల వసతి గృహంలో ఉండి విద్యాభ్యాసం చేయుట మీ అదృష్టం అని మంచి ఫలితాలు సాధించి ఆశ్రమ సాధనకు మంచి గుర్తింపు చేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు రావి మస్తాన్ రెడ్డి, నాగాంజనేయులు, మురళీ కృష్ణ చుండూరు, ప్రేరక్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణ కల్పించేది టీడీపీ ప్రభుత్వం మాత్రమే





బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మహిళలకు రక్షణ కల్పించేది టిడిపి ప్రభుత్వం మాత్రమేనని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు పృధ్వి లత అన్నారు. ఆదివారం బాపట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ విభాగం లోని మహిళలందరూ కలిసి నిర్వహించిన పత్రిక సమావేశంలో ముందుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం పృథ్వి లత విలేకరులతో మాట్లాడుతూ చీరాల నియోజకవర్గం ఈపురుపాలెం నందు జరిగిన సుచరిత అనే మహిళ అత్యాచారంపై ప్రభుత్వం వెంటనే స్పందించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనితకు ఈపురుపాలెం ఘటన విషయం తెలపగా వెంటనే ఆమె హుటాహుటిన ఈపురుపాలెం ఘటన స్థలని సందర్శించి నిందితులను 48 గంటల్లోపు పట్టుకోవాలని పోలీసులకు వంగలపూడి అనిత ఆదేశించి మహిళల సంరక్షణకు తాను అండగా ఉంటానని వంగలపూడి అనిత హతురాలి కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తానని ఆమె చెప్పడం ఎంతో చిరస్మరణీయమని పృధ్వి లత పేర్కొన్నారు. బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పల్లం సరోజిని మాట్లాడుతూ హతురాలి కుటుంబానికి ప్రభుత్వం తరపున వెంటనే 10 లక్షల రూపాయలు అందించి టిడిపి ప్రభుత్వం మహిళల రక్షణకు ఎప్పుడు అండగా నిలుస్తుందని ఆమె తెలిపారు. జిల్లాలో గంజాయి ఇతర మాదకద్రవ్యాలను త్వరలోనే రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత నేతృత్వంలో పూర్తి స్థాయిలో నివారించేలా తెలుగుదేశం పార్టీ దిశా నిర్దేశం చేస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెం ట్ మహిళ అధ్యక్షురాలు చందోలు పృద్విలత,బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పల్లం సరోజిని, చెన్నుపాటి హైమావతి,రజిని,సంధ్య, దగ్గుమల్లి రాణి,వేమవరపు సుజాత, నాగభూషణమ్మ, నజ్మ, దుర్గ,విజయ లక్ష్మి, సుబ్బ లక్ష్మి, బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షు డు గొలపల శ్రీనివాసరావు, విన్నకోట వీరయ్య నాయు డు, మందపాటి ఆంధ్రేయ,కుట్టుబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అత్యున్నత శిఖరాలను అందుకోవాలి: పద్మశ్రీ సంతోష్ యాదవ్




ఒంగోలు, మేజర్‌న్యూస్: జై శ్రీకృష్ణ బిసి సమితి సంస్థ తరపున ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 56 మండలాల్లో 2024వ సంవత్సరంలో ఎస్ఎస్సి పరీక్షల్లో 500 మార్కులు అంతకంటే ఎక్కువ మార్కులు పొందిన విద్యార్థులకు ఒక్కో మండలం నుంచి ప్రభుత్వ స్కూల్లో చదివిన విద్యార్థులకు ముగ్గురు, ప్రైవేట్ స్కూళ్లలో చదివిన విద్యార్థులు ముగ్గురు చొప్పున మొదటి బహుమతి 3000 రూపాయలు రెండవ బహుమతి 2000 రూపాయలు మూడవ బహుమతి 1000 చొప్పున మొత్తం 138 మందికి నగదు బహుమతులు అందజేసే కార్యక్రమం ఆదివారం ఒంగోలు పట్టణంలో ఉన్న ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జరిగింది. ద్రావిడ దేశం వి .కృష్ణారావు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రపంచం మొత్తం మీద ఎవరెస్టు శిఖరాన్ని రెండుసార్లు అధిరోహించిన మొట్టమొదటి మహిళ పద్మశ్రీ సంతోష్ యాదవ్ విశ్రాంత ఐపీఎస్ ఆఫీసర్ బి.వి. రమణ కుమార్ పాల్గొని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. పద్మశ్రీ సంతోష్ యాదవ్ ప్రసంగిస్తూ విద్యార్థులు తమ ప్రతిభ పాటవాలతో అత్యున్నత శిఖరాలను అందుకోవడం తోపాటు మన సంస్కృతి సంప్రదాయాలను కూడా గౌరవించాలని అన్నారు. స్వయం కృషితో డాక్టర్ అయి కనిగిరిలో ప్రముఖ వైద్యులుగా చలామణి అవుతున్న డాక్టర్ పెరుగు మురళీకృష్ణ యాదవ్ ఈ కార్యక్రమానికి అయ్యే మొత్తం ఖర్చును తానే అందించడం హర్షించదగ్గ విషయం అన్నారు. మరో ముఖ్య అతిథి బి.వి రమణ కుమార్ మాట్లాడుతూ ఈ సంస్థలోని సభ్యులందరూ ఎంతో కృషి చేస్తే గాని ఇటువంటి మంచి కార్యక్రమాన్ని చేయటం సాధ్యపడదని కొనియాడారు. విద్యతో పాటు క్రీడలను కూడా తమ పిల్లలకు నేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు హితవు పలికారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిం చిన ప్రముఖ డాక్టర్ పెరుగు మురళీకృష్ణ యాదవ్ ప్రసంగిస్తూ ముఖ్యంగా విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం అందించాలనే ఒక మంచి ఉద్దేశంతో ప్రోత్సాహ బహుమతులు అయ్యే ఖర్చును భరిం చానని ముందు ముందు ఐఏఎస్ ఐపీఎస్ కోచింగ్‌కు వెళ్లే విద్యా ర్థులకు కూడా ప్రోత్సాహాన్ని ఇచ్చే ఆలోచన ఉందని సభికుల కరతాళ ధ్వనుల మధ్య అన్నారు. మేకల హరికృష్ణ యాదవ్ విద్యార్థులకు భవిష్యత్తు ప్రణాళిక గురించి విపులంగా వివరించారు. ఈ కార్యక్రమ ంలో అడకా స్వాములు కమిటీ సభ్యులు డాక్టర్ కాకు శ్రీకాంత్ యాదవ్, ఉపాధ్యాయులు రవికిరణ్ యాదవ్, పిచ్చయ్య యాదవ్, పేగడ శ్రీనివాస కృష్ణ, రంజిత్ కుమార్, గురు ప్రసాద్, బంక చిరంజీవి తదితరులు పాల్గొన ఈ కార్యక్రమా నికి కుమారి లావణ్య లహరి సావిత్రిబాయి పూలే ఏకపాత్రా భినయంతోపాటు వ్యాఖ్యాతగా కూడా వ్యవహరించారు.

- జేఎన్‌టియుకె ఉపకులపతి జవహర్ లాల్ నెహ్రూ
- క్విస్‌లో ఘనంగా స్నాతకోత్సవ వేడుకలు

## ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రతీ విద్యార్థి ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలని జేఎన్‌టియుకె ఉప కులపతి జవహర్ లాల్ నెహ్రూ తెలిపారు. నాలుగు సంవత్సరాల ఇంజనీరింగ్ విద్య తరువాత ఇంజనీరింగ్ వృత్తిలో అడుగు పెట్టబోతున్న విద్యార్థులకు క్విస్ కళాశాల వారు స్నాతకోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా జేఎన్‌టియుకె ఉపకులపతి జవహర్ లాల్ నెహ్రూ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకొని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగినప్పుడే మంచి ఇంజనీర్లుగా ఎదుకుతారని అన్నారు. ముఖ్యంగా సాఫ్ట్వేర్ ఇంజనీర్స్ అవ్వాలనుకునే వారు ఎప్పటికప్పుడు ఆ రంగంలో వచ్చిన ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ ,డేటా సైన్స్, లాంటి కొత్త వరవడులను నేర్చుకుంటూ వెళ్లాలని సూచించారు. ఫలితాలపై నిరుత్సాహం చెందకుండా ఒకటికి రెండుసార్లు ప్రయత్నిస్తూ ఉంటే ఉత్తమ ఫలితాలను సాధించవచ్చని ప్రోత్సహించారు. డిగ్రీతో పాటు విద్యార్థులు మానవ విలువలు పెంచుకోవాలని సూచించారు. అప్పుడే మన విద్యకి సార్థకత అని తెలిపారు. క్విస్ కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ డా. ఎన్. సూర్య కల్యాణ చక్రవర్తి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తల్లిదండ్రుల గౌరవాన్ని పెంచే స్థాయికి ఎదగాలని అన్నారు. బి.టెక్‌తో ఆపకుండా నచ్చిన స్పెషలైజేషన్ ఎంచుకొని అందులో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఇంజనీరింగ్ విద్య లక్ష్యం మానవ శ్రేయస్సు, సమాజ అభివృద్ధి అని మనం సమాజానికి తిరిగి మన సేవలు అందించాలి అని తెలియ చేశారు. మన ప్రధాని చెప్పిన వసుదేక కుటుంబాన్ని గుర్తు చేస్తూ అందరం మన విద్యతో దేశాభివృద్ధికి కృషి చేయాలని విద్యార్థులను ప్రోత్సహించారు. క్విస్ కళాశాల కార్యనిర్వహక ఉపాధ్యక్షురాలు డా.ఎన్ గాయత్రి విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశించారు. క్విస్ కళాశాల ప్రిన్సిపాల్ డా. వై.వి హనుమంత రావు దేశానికీ రాబోయే రోజుల్లో వ్యవసాయం, పరిశ్రమలే అని గుర్తించి వాటిని వృద్ధిలోకి తీసుకొనిరావటానికి విద్యార్థులు కళాశాలలో నేర్చుకున్న తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని కోరుకున్నారు. కళాశాల విద్యార్థులకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని అని చెప్పారు.

## శ్రీ ఇసుక పిల్లమ్మ తల్లి కొలుపుల జాతర మహెూత్సవం



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం నందిరాజు తోట గ్రామంలో కందుల వారి ఇలవేల్పు శ్రీ ఇసుక పిల్లమ్మ తల్లి నూతన ఆలయ కొలువుల జాతర మహెూత్సవములు బుధవారం నుండి ఆదివారం వరకు ఐదు రోజులు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆదివారం ఉదయం అమ్మవారిని ఇసుక పిల్లమ్మను గుడారులో పెట్టి ఆడపడుచులు పసుపు కుంకుమ లతో పూజలు చేసి, తేనె, పొంగలి నైవేద్యాలు సమర్పించి, అనంతరం అన్నప్రసాద వితరణ జరిగినది. సాయంత్రం అంబికా యోగం, కందుల వారి ఆడపడుచులు బావ, బామ్మర్దులతో పొంబులాయిన వేషాలు వేసి, కుంభం పోయుట చాకలి జ్యోతి వెలిగించిన తరువాత అమ్మవారి గృహప్రవేశము జరిగినది. నందిరాజు తోట గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కందుల బాల కోటేశ్వరరావు అధ్యక్షులు, కందుల నాగరాజు, కందుల సుబ్బారావు, కందుల శ్రీనివాసరావు, కందుల భాస్కరరావు కందుల యానాది, కందుల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దామచర్ల, నూకసానిలను మర్యాదపూర్వకంగా కలిసిన స్వర్ణ గీత, ఖాసీం





పొదిలి, మేజర్‌న్యూస్: ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ , టిడిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ లను ఆదివారం మాజీ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ నెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, న్యాయవాది స్వర్ణ వెంకటేశ్వర్లు, మండల మైనార్టీ నాయకులు షేక్ ఖాసిం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పూలమాలవేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి గెలుపుకు కృషి చేసినందుకు ఖాసింను దామచర్ల జనార్ధన్ ప్రత్యేకంగా అభినందించారు. వారి వెంటపీవీ సురేష్ బాబు, కంచర్ల శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.



# 'దర్శి'కి మహర్దశ

- జాతీయ స్థాయిలో రానున్న గుర్తింపు

- డ్రైవింగ్ స్కూల్‌కి నిధులు మంజూరు చేస్తూ మొదటి సంతకం చేసిన మంత్రి

- డ్రైవింగ్ స్కూల్ పూర్తి అయితే వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

- అభివృద్ధిలో తొలి అడుగు - డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి





దర్శి, మేజర్‌న్యూస్: దర్శి పట్టణానికి మహర్దశ పట్టనుంది. మధ్యలో ఆగి పోయిన డ్రైవింగ్ స్కూల్ రాష్ట్ర మంత్రి ఆదివారం నిధులు మంజూరు చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో దరిశి అభివృద్ధిలో తొలి అడుగు పడడం ఎంతో ఆనందంగా ఉంది దర్శి ప్రజల కలల సహకారంలో భాగంగా పట్టణంలోని డ్రైవింగ్ శిక్షణ, రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు 18.3 కోట్లు కేటాయిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన వెంటనే తొలి ఫైలుపై సంతకం పెట్టడం దర్శి ప్రజల తరఫున మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, జిల్లా మంత్రివర్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి కి, గొట్టిపాటి రవికుమార్ కి దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఇంటర్ నేషనల్ డ్రైవింగ్ స్కూల్ మంజూరు చేస్తూ, నిధులు కేటాయించింది. కొంత మేర పనులు జరిగినప్పటికి తర్వాత అధికారం లోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం గాలికి వదిలేసింది. అప్పటి నుండిడ్రైవింగ్ స్కూల్ పనులును నిలిపి వేసింది. డ్రైవింగ్ స్కూల్ పూర్తి అయితే వేలాది మంది కి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరుకుతాయి. డ్రైవింగ్ స్కూల్ పూర్తి అయితే జాతీయ స్థాయిలో దర్శి కి గుర్తుంపు వస్తుంది.ఎన్నికల ప్రచార సమయంలో ముఖ్యమంత్రివర్యులు దర్శి ప్రజల తరఫున నేను కోరిన కొన్ని వినతులలో ఒకటైన డ్రైవింగ్ స్కూల్ పై తొలి సంతకం చేయడం చంద్రబాబు ఆనాడు మాట ఇవ్వడం ఆ మాట నిలుపుకోవడం కూటమి ప్రభుత్వం అంటే ప్రజా ప్రభుత్వంగా నిరూపణ అయిందని దర్శి అభివృద్ధిలో ఇది ఒక తొలి అడుగుగా చెబుతున్నాను నేను ఆనాడు ఎన్నికల ప్రచారంలో మన ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు కి దర్శి సమస్యలపై విన్నవించడం జరిగింది. దర్శి అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని తెలియజేశారు అందులో భాగంగానే ప్రభుత్వం ఏర్పడగానే దర్శి సమస్యలపై ఇప్పటికే ఇటీవల జరిగిన జిల్లా అధికారుల సమీక్ష సమావేశంలోనూ జిల్లా మంత్రితోనూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మన మంత్రివర్యులు యువ నేత నారా లోకేష్ సహకారంతో దర్శి అభివృద్ధికి డ్రైవింగ్ స్కూలు అవసరమైన నిధులు కేటాయింపు చేస్తూ మంత్రి రాంప్రసాద్ రెడ్డి సంతకం చేయడం పట్ల నాకు ఎంతో ఆనందంగా ఉంది.మిగిలిన సమస్యలను కూడా మన ప్రభుత్వం ద్వారా పరిష్కరించుకునేందుకు పాటుపడతానని ప్రజలందరికీ తెలియజేస్తూ మరొకసారి మన చంద్రబాబు నాయుడు కి రాంప్రసాద్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు.

## కరిముల్లా బేగ్ ను సన్మానించిన గునుపూడి

పొదిలిరూరల్ మేజర్ న్యూస్: గోమాతలకు నవధాన్యాల కోసం పదివేల ఆర్థిక సహాయం అందించిన హబీబుల్లా బేగ్ సేవా సంస్థ చైర్మన్ కరిముల్లా బేగ్ ను ఆదివారం స్థానిక దర్శి రోడ్ లోని గోశాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గునుపూడి భాస్కర్ కరీముల్లా బేగ్ కు శాలువా కప్పి సత్కరించారు. గోవుల పోషణ కోసం హబీబుల్లా సేవా సంస్థ పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో గోశాల అధ్యక్షులు శంకర్రావు, కాటూరి పెద్దబాబు, ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఎక్కలి శేషగిరిరావు, మువ్వల పార్థసారథి, గూడూరి వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## ఇమాంస ఆధ్వర్యంలో కందుల ప్రమాణ స్వీకార సంబరాలు

పొదిలి ,మేజర్ న్యూస్ : మార్కాపురం శాసనసభ్యులుగా కందుల నారాయణరెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మాజీ ఎంపీటీసీ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్ ఆధ్వర్యంలో ఇస్లాంపేటలో సంబరాలు జరుపుకున్నారు. కందుల నారాయణరెడ్డి అఖండ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియ చేశారు. ఇస్లాం పేటలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సహకారంతో తాను దగ్గరుండి పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భారీ విజయోత్సవ కేక్ ను ఆయన కట్ చేసి మంచి పెట్టారు. అనంతరం ఇస్లాం పేట యూత్ ఆధ్వర్యంలో మాజీ డాక్టర్ సయ్యద్ ఇమాంసాహెబ్ కు ఘనంగా పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సత్కరించారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు రాములేటి మస్తాన్, మైనార్టీ నాయకులు ఖల్నాయక్, మహిళా నాయకులు మెహరు న్నీసా బేగం, ముల్లా షబ్బీర్, షేక్ ఖాసిం, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.





## హతురాలి కుటుంబానికి అండగా

### –మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్

చీరాల, మేజర్ న్యూస్: గంజాయి మత్తుకు బానిసైన యువకుల చేతిలో అత్యాచారం గావించబడి హత్యకు గురైన సుచరిత కుటుంబ సభ్యులను మాజి శాసన సభ్యుడు ఆమంచి కృష్ణమోహన్ పరామర్శించారు. మండలంలోని ఈపూరుపాలెం సీతారంపేట లోని మృతురాలు సుచరిత నివాస గృహానికి నాయకులతో పాటు చేరుకున్న ఆమంచి కృష్ణమోహన్ చేరుకుని కుటుంబ ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమంచి కృష్ణమోహన్ సుచరిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఘటనా స్థలాన్ని పరిశీలించి, నిశ్చేస్తులయ్యారు. నింధితులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కేసు పూర్తి చేయాలని, గత వైసీపీ ప్రభుత్వంలో గంజాయి విస్తృతంగా విజృంచిందని, ప్రస్తుత పాలకులు గంజాయిని ఇతర మత్తు పధార్థాలను నియంత్రించాలని అన్నారు. బాధితురాలి కుంటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని, సొంత ఇంటిని ఏర్పాటు చేయాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని ఆమంచి కృష్ణమోహన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజి ఏఎంసీ ఛైర్మన్ మార్పు గ్రెగోరి, గోలి వెంకటరావు, మేడిబోయిన బలరాంరెడ్డి, గంజి వెంకటేశ్వర్లు, మల్లెల బుల్లిబాబు, పులిపాటి బాబురావు, డేటా జోసఫ్, దేవరపల్లి బాబురావు, కాటూరి వెంకటేశ్వర్లు, తిరువీధుల ధనుంజయ్, కె శివ, చుందూరి రవి, గరికపాటి సుధీర్, డేటా ధివాకర్, కనపర్తి బజ్జిబాబు, అండగుండ నారాయణ, షేక్ అలీమ్, మేరుగ ఇసాక్, మేరుగ రమేష్, పేర్లి బుచ్చిబాబు, సీపీఐ బత్తుల శామ్యూల్, సీపీఎం కొండయ్య తదితర నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సమీక్ష సమావేశం

పొదిలి, మేజర్ న్యూస్: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నెలవారీ సమీక్షా సమావేశం ఆదివారం స్థానిక దర్శి రోడ్లలోని శ్రీ కృష్ణ గోశాల నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న పలు సేవా కార్యక్రమాల గురించి కమిటీ సభ్యులు,సంస్థ డైరెక్టర్ లు,అతిథులు ప్రసంగించారు. అనంతరం జిల్లా మానవత సంస్థ అధ్యక్షులు గా ఎన్నుకోబడిన పొదిలి కన్వీనర్ కే యలమందా రెడ్డి ని పలువురు ప్రశంసించారు. అనంతరం సంస్థ అధ్యక్షులు కల్లం సుబ్బారెడ్డి సభ్యులకు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గునుపూడి భాస్కర్, కాటూరి పెదబాబు, మువ్వల పార్థసారథి, సామంతపూడి నాగేశ్వరరావు, ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, అప్పల సత్యం, తానికొండ వెంకట్రావు, జిసి సుబ్బారావు, కిరణ్ మై, బండి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సరదా కోసమని వచ్చి మృత్యువాత

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: సరదాగా సముద్ర స్నానం కోసమని వచ్చి మంగళగిరి యువకులు మృత్యువాత పడ్డారు. ఈ దుర్ఘటన ఆదివారం మండలంలోని రామాపురం సముద్ర తీరం వద్ద చోటుచేసుకుంది. తెలిసిన వివరాల మేరకు మంగళ గిరిలో బంగారు వస్తువుల తయారీ పనిచేసుకుంటున్న పడవల బాలసాయి(26), కొసనం బాలనాగేశ్వరరావు(27) అనే యువకులు సముద్రంలో మునిగేందుకు ఆదివారం రామాపురం బీచ్‌కు వచ్చారు. సముద్ర స్నానం చేస్తున్న క్రమంలో ఒక్కసారి గా వచ్చిన అలల తాకిడికి బాలసాయి, బాల



నాగేశ్వరరావులు సముద్రంలోకి కొట్టుకు పోయారు. విషయం తెలుసుకున్న ఈపూరుపాలెం ఎస్సై శివకుమార్ సిబ్బందితో మరియు మెరైన్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపడు తుండా కొద్దిసేపటి తరువాత బాల సాయి, బాల నాగేశ్వరరావుల మృత దేహాలు సముద్ర తీరానికి కొట్టుకు వచ్చాయి. ఎస్సై శివకుమార్ కేసు నమోదు చేసుకుని, మృత దేహాలను శవ పరీక్ష నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. యువకులు మృతి చెందిన విషయం తెలుసుకున్న శాసన సభ్యుడు ఎంఎం కొండయ్య ఏరియా హాస్పటల్ శవ పరీక్ష గదిలో ఉన్న మృత దేహాలను పరిశీలించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## యువకుడిపై ఇద్దరు వ్యక్తులు దాడి.. హత్య

చీరాల రూరల్, మేజర్ న్యూస్: తాగునీటి ట్యాప్ వద్ద చోటుచేసుకున్న ఘర్షణతో యువకుడిపై ఇద్దరు వ్యక్తులు దాడి చేసి హతమార్చారు. ఈ దుర్ఘటన ఆదివారం స్థానిక సంగం థియేటర్ వద్ద చోటుచేసుకుంది. తెలిసిన వివరాల మేరకు పాపరాజు తోటలో నివాసముంటున్న కంచర్ల సంతోష్(30) సంగం థియేటర్ వద్ద అయ్యప్ప క్యాటరింగ్ పాయింట్‌లో కర్రీస్ అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అదే విధంగానే బెస్తపాలెంకు చెందిన జోగి యూసఫ్ అలియాస్ చిన్నా సంగం థియేటర్ సమీపంలోనే తోపుడు బండిపై పండ్లు అమ్ముకుంటుంటాడు. వీరిరువురికి సంగం థియేటర్ సమీపంలో ఉన్న తాగునీటి కుళాయి వద్ద వివాదం చోటుచేసుకుని, ఘర్షణ పడుతున్న సమయంలో పండ్ల దుకాణంలో కూలీ పని



చేస్తున్న ఉమామహేశ్వరరావు పండ్లు కోసే కత్తితో సంతోష్‌పై దాడి చేసి పొట్టలో, వెనుక భాగాన మూడు బలమైన పోట్లు పొడిచాడు. దీంతో బాధితుడు అశోక్ తీవ్ర రక్తస్రావంతో పరిగెత్తుకుంటూ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ గేటు వద్దకు వచ్చి కేకలు వేశాడు. సంతోష్ కేకతో పరిగెత్తుకుంటూ వచ్చిన రైటర్ సత్యరాజ్ తక్షణమే సంతోష్‌ను వైద్య చికిత్స కోసం ఏరియా హాస్పటల్‌కు తరలించారు. వైద్యులు చికిత్స చేస్తుండగానే సంతోష్ మరణించాడు. సంతోష్ తల్లి పైడి రోజ, భార్య నవ్య, అక్క లావణ్యలు బంధువులతో హాస్పటల్ వద్దకు చేరుకుని విలపించారు. ఈ మేరకు సీఐ శేషగిరిరావు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని శవ పరీక్షకు తరలించి, ఘటనా స్థలాన్ని పరిశీలించి, స్థానికుల నుంచి వివరాలు సేకరించి ఇద్దరు నింధితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## రామానంద ట్రస్టుచే ఉచిత వైద్య శిబిరం

చీరాల, మేజర్ న్యూస్: వాడరేవు శ్రీశ్రీశ్రీ రామానంద ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత షుగర్ వైద్య శిభిరాన్ని నిర్వహించినట్లు ఆశ్రమ మేనేజర్ నారాయణం సురేష్ తెలిపారు. స్థానిక వాడరేవులోని ఆశ్రమ ఆవరణలో ఆదివారం నిర్వహించిన ఉచిత షుగర్ వైద్య శిభిరంలో 984 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి



ఉచితంగా మందులు కూడా అందజేశారు. ఈ సందర్భంగా వైద్య నిపుణులు మాట్లాడుతూ కేవలం మందులపై మాత్రమే ఆధారపడకుండా జీవన విధానం, ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని సూచించారు. శిభిరానికి హాజరైన రోగు లకు ఆశ్రమ నిర్వాహకులు అల్పాహారం, తాగు నీరు ఇతర వసతులను కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం రాజరాజేశ్వరి, డాక్టర్ కమలారాజేశ్వరి, డాక్టర్ లలిత ప్రకాష్, డాక్టర్ పేట శ్రీకాంత్ పాల్గొని వైద్య సేవలు అందజేయగా ట్రస్టు ఉపాధ్యక్షుడు కె కృష్ణారావు, కామేశ్వరారవు, ఎంజి శంకరరావు, బసవరావు, కుమార్, ఎ సురేష్, మిత్ర ల్యాబ్ వలి, దుర్గ గుడి శ్రీను, గోపాల్, సాయి, ఫణికిషోర్, వాడరేవు స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, చీరాల మహిళా కళాశాల విద్యార్థునులు తదితరులు పాల్గొని, రోగులకు ఇతర సేవలు అందజేశారు.

## శ్యామప్రసాద్ ముఖర్జీ బలిదాన దివస్ వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు జాతీయవాది శ్యామప్రసాద్ ముఖర్జీ బలిదానదివస్ వేడుకలను ఆదివారం మండల కేంద్రమైన సి.ఎస్.పురంలోని బిజెపి కార్యాలయంలో మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య, ఇండ్ల వెంకట సత్యం, పలువురు నాయకులు పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కొండిశెట్టి వెంకట రమణయ్య, ఇండ్ల వెంకటసత్యం, పంచాయతీ వార్డుమెంబర్ ఇండ్ల ధనలక్ష్మి, పాశం రామకృష్ణ, మన్నేపల్లి మాల్యాద్రి, దెబ్బరాయుడు, జాజం చినసుబ్బయ్య, పాడే అరవింద, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఉచిత మెగా వైద్య శిబిరం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో ఆదివారం వాసవి క్లబ్ మహిళా క్లబ్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డాన్ టూ డస్క్ కార్యక్రమంలో భాగంగా ఒంగోల్ ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారు నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో248 మందికి వివిధ వ్యాధులు పై చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని వాసవి క్లబ్ జిల్లా ప్రతినిధి మెడికల్ క్యాంపు కోఆర్డినేటర్ వేమూరి నాగేంద్ర ప్రసాద్ రావు పర్యవేక్షించారు. ఈ మెగా వైద్య శిబిరాన్ని వాసవి క్లబ్స్ అంతర్జాతీయ ఉపాధ్యక్షులు దొంతు పాండురంగయ్య ప్రారంభించారు. ప్రతి ఏడాది వాసవి క్లబ్బులు ఆధ్వర్యం లో దేశ విదేశాల్లో 70 నుండి 100 కోట్ల రూపాయలు వ్యయంతో వివిధ రంగాల్లో ఉచితంగా విశిష్ట సేవలంది స్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి మహిళా అధ్యక్షురాలు చలువాది చంద్రావతి, కార్యదర్శి సిహెచ్ రాములు, తమ జీవితకాల తదనంతరం నేత్రదానాలను ఇవ్వనున్నట్టు ప్రకటించారు.

నోట్ : డిఎస్సీ - 0006 నంబరు ఫోటోను వాడుకోగలరు

## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో విశేషపూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవ స్థానం నందు ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా స్వామివారికి దేవస్థానం అర్చ కులు యం.సత్యనారాయణశర్మ, యం.ప్రసాదు శర్మల ఆధ్వర్యంలో పంచామృత ఫల అభిషేకం పూజలు నిర్వ హించి అనంతరం స్వామివారిని ఇతర దేవతామూ ర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో విశేష అలంకరణ చేసి పూజలను నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి భక్తులతో కలిసి దేవస్థానం అధ్వర్యంలో స్వామి వారికి మహానైవేద్యం సమర్పించి కర్పూరహారతులు ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. తదుపరి దేవస్థానం వారి ఆధ్వర్యంలో భక్తులకు భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో దేవ స్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు, వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ, ట్రస్టుబోర్డు మాజీ సభ్యురాలు జిలకర అంజలీదేవి, స్థానికులు కొమ్మినేని వెంకటరావు, పలువురు భక్తులు, అర్చక బృందం, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థిక అవినీతి కన్న రాజకీయ అవినీతి అత్యంత ప్రమాదకరం



మార్కాపురం, మేజర్‌న్యూస్: దేశంలో అన్ని రంగాలలో అవినీతి విలయతాండవం చేస్తుందని, ఆర్థిక అవినీతి కన్న రాజకీయ పార్టీల నాయకులు అవినీతి అత్యంత ప్రమాదకరమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఐ నాయకులు, స్వర్గీయ పూల సుబ్బయ్య 37వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం ఉదయం స్థానిక పూల సుబ్బ య్య శాంతిభవన్లో నియోజక వర్గ సిపిఐ కార్యదర్శి అందే నాసరయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భం గా పార్టీ నాయకులు స్వర్గీయ పూల సుబ్బయ్య తాయమ్మ దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను పూర్తిగా విస్మరించి వేల కోట్ల రూపాయలను వ్యయం చేయడం జరిగిందని ఆందోళన చేశారు. అంతేకాకుండా ప్రజల సమస్యలపై ఏమాత్రం అవగాహన లేకపోగా మరోవైపు ప్రజలతో నిత్యం సంబంధాలు లేని వ్యక్తులు కూడా ఎన్నికల్లో ప్రజాప్రతినిధులుగా విజయం సాధించడం ఆందోళన కలిగించే విషయమని అన్నారు. ఒకప్పుడు ఎన్నికల్లో ప్రజలతో మమేకమై ఉండే వ్యక్తులను, పార్టీలను ప్రజలు అసెంబ్లీకి పార్లమెంటుకు ఓటర్లు పంపేవారని ఆయన గుర్తు చేశారు. పశ్చిమ ప్రకాశం ప్రజల ఆశా జ్యోతి అయిన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తిచేసి కృష్ణా జలాలను అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన ముంపు గ్రామ ప్రజలకు ఆర్అర్ ప్యాకేజీ కింద తక్షణం నిధుల ను మంజూరు చేసి వారిని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ కార్మిక, కర్షక, అట్టడగు వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం రాజీలేని పోరాటాలు చేసిన పార్టీ సీపీఐ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఎస్ కె.కాసిమ్, ఏపీ ఎస్టి యు జిల్లా అధ్యక్షులు కే.ఎర్రయ్య, సిపిఎం నాయ కులు గుమ్మా బాల నాగయ్య, పూల సుబ్బయ్య కుమార్తెలు సుభాషిని, సునందిని, ఆటో వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు ఏలూరి వెంకటరెడ్డి, సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పముజులా సుచరిత హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి



వేటపాలెం, మేజర్‌న్యూస్: గత రెండు రోజుల క్రితం ఈపురుపాలెం గ్రామపంచాయతీ లోని సీతానగరం చేనేత కుటుంబానికి చెందిన పముజుల వెంకటేశ్వర్లు కుమార్తె సుచరిత (21)ఉదయం ఐదున్నర గంటలకు బహిర్భూమికి వెళ్లిన సమయంలో సమీపంలో అక్కడ వేచి ఉన్న కొంతమంది యువకులు ఆవిడ రాగానే మానభంగం చేసి వివస్త్రను చేసి హత్య చేయడం జరిగిందన్నారు. సంబంధిత బాధిత కుటుంబాలు వారు బహిర్గత భూమి ప్రాంతానికి వెళ్లి వెతకగా ఆ యువతి చనిపోయి ఉండటం గమనించినారని వెంటనే సంబంధిత పోలీసు వారికి ఫిర్యాదు చేయగా వారు ఉన్నతాధికారుల ఆదేశం మేరకు పూర్తిస్థాయి విచారణ జరిపి ఎవరైతే హత్యకు పాల్పడ్డా వారిని గుర్తించి అరెస్టు చేసి జైలుకు పంపించడం జరిగింది. అయితే ఈ ఘటనకు సంబ ంధించి ఆదివారం వేటపాలెం సెంటర్‌లో ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్, ముస్లిం యూత్ వారి ఆధ్వర్యంలో వేట పాలెం పరిసర ప్రాంతాల్లో నిరసన ర్యాలీ, కొవ్వొత్తులతో సుచరితకు ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ఎవరైతే బాధితుల కుటుంబాలు వారు ఉన్నారో వారికి ప్రభుత్వం వారు వెంటనే స్పందించి దోషులను శిక్షించడంతో పాటు మృతురాలి తల్లిదండ్రులకు 10 లక్షల ఎక్స్రేషియా ఇవ్వటం చాలా మంచి పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షు లు బండ్ల బాబు, జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం ప్రతిని ధులు అయినటువంటి గుత్తి సదాశివరావు, దేవన గంగా ధరరావు, ముస్లిం మైనారిటీ యువత అయిన సయ్యద్ ఖాదర్ షేక్ కరీం, షేక్ షఫీ, సయ్యద్ సుభాని, సద్దాం, జాకీర్, అక్రమ్, సోహెల్, సిద్దు, యజ్ఞమూర్తి పాల్గొన్నారు.

## యువతి హత్యాచార నిందితుల అరెస్టుపై హర్షం - తేళ్ళ అరుణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈపురుపాలెం యువత హత్యాచార కేసులో వేగవం తంగా నిందితులను అరెస్టు చేయ డంపై ఆంధ్రప్రదేశ్ మహిళాభ్యదయ సమితి రాష్ట్ర తేళ్ల అరుణ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమితి కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో హోం మంత్రి అనిత, పోలీసు శాఖకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. జరిగిన ఘటనపై వెంట నే స్పందించిన హోం మంత్రి అనిత ఆయా ప్రాంతాల్లో పర్యటించిన 36 గంటల్లో నిందితులను అరెస్టు చేయా లని ఆదేశించిన నేపథ్యంలో పోలీసులు వేగవంతంగా దర్యాప్తు చేసి నిందితు లను అరెస్టు చేయడం జరిగిందన్నారు. న్యాయస్థానం కూడా త్వరగా శిక్ష విధిస్తే తప్పనిసరిగా మహిళలపై జరిగే నేరాలు ఆగిపోతా యన్నారు. ఈ సమావేశంలో సమితి ప్రధాన కార్యదర్శి మేడికొండ శాంత కుమారి, కోశాధికారి బీరం అరు ణ, కే. శాంతి లత, సిహెచ్ కనకదుర్గ, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలోకి చేరికలు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: గత ఎన్నికలలో ఎన్డీఏ కూటమికి మూలాధారంగా జనసేన పార్టీ నిలబడిందని జనసేన పార్టీ మండల అధ్యక్షులు నున్న బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు. ఆదివారం గత ఎన్నికల్లోను ఎన్డీఏ కూటమిని రాష్ట్ర ప్రజలు ఆదరించినటువంటి విధానము, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని వివిధ రాజకీయ పార్టీ నాయకులు జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీ మండల అధ్యక్షులు నున్న బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ రాబోయే రోజులలో జనసేన పార్టీలో చేరికలు ఎక్కువ అవుతాయని దీని ద్వారా పార్టీలో నాయకులకు బాధ్యతలు పెరుగుతాయని జనసేన పార్టీ నాయకులకు ఆయన సూచించారు. జనసేన పార్టీని గ్రామస్థాయిలోనే బలోపేతం చేసి స్థానిక సంస్థల్లో ఘన విజయం సాధించేందుకు ప్రతి నాయకుడు కృషి చేయాలని ఆయన తెలిపారు. ముందుగా జనసేన పార్టీలో చేరినటువంటి వివిధ పార్టీ నాయకులు అన్నంగి గ్రామానికి చెందిన తన్నీరు అంకమ్మరావు, గుల్లాపల్లి గ్రామానికి చెందిన అనపర్తి కోటేశ్వరరావు, వెల్లంపల్లి గ్రామానికి చెందిన చాతల పవన్ కుమార్, 25 మందికి జనసేనపార్టీ కండువా కప్పి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వీర మహిళ విభాగం అధ్యక్షురాలు కాకర్లపూడి హరిత, ఉపాధ్యక్షులు ఆరెం వెంకటేశ్వర్లు, జనసేన పార్టీ మండల నాయకులు ఘడియపూడి సత్యం, దండె రామారావు, పొన్నం అయ్యప్ప గుండ్లపల్లి, వెల్లంపల్లి గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోపికృష్ణ తల్లిదండ్రులను పరామర్శించిన గుండ్రెడ్డి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: అమెరికాలో కాల్పులలో మరణించిన గోపికృష్ణ తల్లి దండ్రులను గ్రామ మాజీ సర్పంచ్ గుండ్రెడ్డి శివ పరామర్శించారు. బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం పరిధిలోని యాజిలి గ్రామానికి చెందిన గోపికృష్ణ అనే వ్యక్తి అమెరికాలో డలాస్ లోని ఓ స్టోర్ లో దుండగులు జరిపిన కాల్పుల్లో గోపికృష్ణ చనిపోయాడని తెలుసుకున్న తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గుండ్రెడ్డి శివ తల్లి దండ్రులను పరామర్శించి , ఓదార్చారు. అక్కడున్న పెద్దలందరికీ తగు సూచనలు సలహాలు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో చింతా కిషో ర్, పుప్పాలసాంబశివరావు, దామ ర్లసూ రి దామర్ల రాఘవయ్య, నారా యణ రా వు, ఇక్కుర్తి శ్రీనివాసరావు, ఆంజనే యు లు, ఏపూరి ఏసుబాబు, ఎంపిటిసి, తది తరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తండ్రి మందలించాడని తనయుడు ఆత్మహత్య



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని శంకరాపురం గ్రామంలో తండ్రి మండలించడని తనయుడు మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆగ్రామానికి చెందిన పోలవరపు జమ దగ్ని (18)ఇంటర్ చదువుతున్నాడు. ఇంటర్‌లో ఫెయిల్ అవ్వటంతో నేను తండ్రి పరుశురాం మండలించడనే క్షణిక ఆవేశంలో ఆత్మ హత్య చేసుకున్నాడు. వేప చెట్టుకు ఉరివేసుకొని ఆ గ్రామానికి చెందిన పోలవరపు జమదగ్ని (18) మృతి చెందాడు. ఇంట్లో నుంచి వెళ్లిపొయ్యి వేప చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు. గత ఐదు రోజులు నుండి కుమారుడు కనపడక పోవటం తో తల్లి దండ్రులు వెతికిన ప్రయోజనం లేకుండా పోయింది. కుందేలు పట్టుకునే వాళ్ళ అడవిరాజు కాలవద్దయువకుడు వేప చెట్టుకు ఉరి వేసుకుని ఉన్న విషయాన్ని గ్రామంలో తెలిపారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కొడుకు ఆ ప్రదేశానికి వెళ్లి చూడగా తన కుమారునిగా గుర్తించి కన్నీటి పర్యంతమ య్యారు. ఈ సంఘటన ఆలస్యంగా ఐదు రోజుల తర్వాత వెలుగులోకి వచ్చింది ఈ సంఘటనపై ఎస్సై బి.ఆంజనేయులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు మృత దేహానికి అప్పగించారు.